నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 06, ఏప్రిల్ 2026 16 పేజీలు





**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఆయా జిల్లాల్లో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ ధాన్యాన్ని సేకరిస్తున్నారు. దొడ్డు, సన్నధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభి స్తున్నారు. ముందుగా ఎక్కడ వరి కోతలు ప్రారంభించి ధాన్యం వస్తుందో ఆయా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కేంద్రాల్లో తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు.

# ప్రారంభమైన.. వరి కోతలు



**ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,066 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేంద్రాల్లో సౌకర్యాల కల్పన**

**అందుబాటులో గన్ని బ్యాగులు**

ఈ యాసంగి సీజన్లో లక్ష్యానికి మించి ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్లో 13. 56 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. 32.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరణకు సన్నద్ధమవుతున్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా 17.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని అధికారులు లక్ష ్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1,066 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలో 335 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, నల్లగొండ జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో

2 లో..



2 లో..

# పేదల "సన్న" బియ్యం పక్కదారి ?

**బడా వ్యాపారి చెందిన రెండు రేషన్ షాప్ లో బియ్యం షాటేజ్...**

**రేషన్ షాప్ లో క్వింటాళ్ల కొద్దీ బియ్యం మాయం...**

**లెక్కల్లోనే బియ్యం దిగుమతి...**

**ఆత్మకూర్ మండలంలో ఓ రేషన్ షాప్ లో 10 క్వింటాలు తేడ...**

**ఇద్దరు డీలర్లపై 6ఏ కేసులు...**

**కాంట్రాక్టర్లు, డీలర్లు కుమ్మక్కుతో తేడాలు...**

**ఎంఎల్ఎస్ పాయింట్ లో అధికారుల తనిఖీ...**

**బడా వ్యాపారి పాత్రపై నామమాత్రంగా దర్యాప్తు...**

**పైరవీలు, ఒత్తిళ్లతో కేసు పక్కదారి.?**

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త :

దేశంలో ఏ ఒక్కరు కూడా ఆకలితో అలమటించాల్సిన అవసరం లేకుండా చూసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం అందిస్తున్న విషయం అందరికి విధితమే. అలాంటి బృహత్తర కార్యక్రమానికి కొంతమంది అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. పేద ప్రజలకు అందించాల్సిన ఉచిత రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్న ఓ డీలర్‌ను జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేసినట్లు

# ప్రక్షాళన జరిగేనా..!

**అక్రమ డెప్యూటేషన్లకు చెక్ పెట్టేందుకు కలెక్టర్ వ్యూహాత్మక అడుగులు**

**వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగములో వణుకు**

**అక్రమ డిప్యూటేషన్ లపై పక్కా ఆధారాలతో ఉతికి ఆరేసిన వార్త వరుస కథనాలు**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎట్టకేలకు కలెక్టర్ వద్దకు చేరిన డిప్యూటేషన్ల సిబ్బంది ఫైల్**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో సంవత్సరాలుగా కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారం ఎట్టకేలకు ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. ఇటీవల వరుసగా ఖివార్త ఖిలో వెలుగులోకి వచ్చిన అవకతవకలపై వచ్చిన పక్కా ఆధారాలతో కూడిన కథనాల నేపథ్యంలో జిల్లా కలె క్టర్ అనురాగ్ జయంతి స్వయంగా రంగంలోకి దిగినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో శాఖ యంత్రాంగంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న డి ప్యూటేషన్ సిబ్బందికి సంబంధించిన సమగ్ర వివరాలతో కూడిన ఫైల్ కలెక్టర్ కార్యాలయానికి చేరినట్లు తెలిసింది. ఈ ఫైల్ ఆధారంగా ఒక్కో కేసును విడిగా పరిశీలిస్తూ, **2లో.**

# యాదాద్రిలో కొనసాగిన భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని భక్తుల రద్దీ కొనసా గింది. ఈ సందర్భంగా కొండపైన ఆలయ పరిస రాల లో భక్తుల రద్దీ కులా హలంగా కనిపించింది ఎక్కడ చూసినా భక్తులే కనబడ్డారు రద్దీకి తోడు ఎండ వేడిమి కి భక్తులు చాలా ఇబ్బం దులు పడ్డారు కొండ కింద గల తులసి కాటేజీ విష్ణు పుష్కరిణి అన్నదానం కళ్యా ణకట్ట తదితర ప్రాంతాలలో భక్తులు అధిక సంఖ్యలో



2వ పేజీలో..

## వరి కోతలు ప్రారంభం

### మొదటి పేజీ తరువాయి..

330 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సేకరణకు చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేసి 4.79 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయించి ఒక కోటి గన్ని సంచులు అందుబాటులో ఉంచారు. నల్గొండ జిల్లాలో 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసి ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రెండు కోట్ల గన్ని సంచులు అందుబాటులో ఉంచారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 6.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసి 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని నిర్ణయించి ఒక కోటి గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరడంతో ధాన్యపురాశులతో కలకలలాడుతున్నాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలుచోట్ల ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు సిద్ధం చేశారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా రైతుల నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరదాలు అందుబాటులో ఉంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చిన ధాన్యం వెంటనే కేటాయించిన మిల్లులకు తరలిస్తున్నారు. గడిచిన వానాకాలంలో కూడా లక్ష్యానికి మించి ధాన్యాన్ని సేకరించారు. క్వింటా సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ కూడా చెల్లించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లో పైకాన్ని జమ చేశారు. ఈ యాసంగి సీజన్ లో కూడా కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణయించిన సమయంలోపు పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం వాతావరణము అనుకూలంగానే ఉంది. వారం రోజుల క్రితం అకాల వర్షాలు రాష్ట్రంలో పలుచోట్ల కురవడంతో అన్నదాత ఆందోళన చెందారు. ప్రస్తుతం అకాల వర్షాలు వచ్చే పరిస్థితులు కనిపించకపోవడంతో యంత్రాలను వినియోగించి యుద్ధ ప్రాతిపదికపై వరి కోతలు చేపట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీల కొరత నేపథ్యంలో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. రెండు రోజుల్లో పూర్తి కావాల్సి న వ్యవసాయ పనులు యంత్రాల సహాయంతో ఒకేరోజులో పూర్తి చేసుకుంటు న్నారు. కొంత ఇబ్బంది కలిగినప్పటికీ యంత్రా లను రైతులు వినియోగించక తప్పడం లేదు. ఈ యాసంగిలో వాతావరణంలో మార్పుతో వరి పైర్లకు తెగుళ్లు సోకాయి. దీంతో తెగుళ్ల నివారణకు రైతులు వివిధ రకాల మందులను పిచికారి చేసి పంట దిగుబడి తగ్గకుండా జాగ్రత్త పడ్డారు. పెట్టుబడి పెరిగినప్పటికీ తెగుళ్ళను నివారించేందుకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి ఫలితాన్ని సాధించారు. గ్రామాల్లో యాసంగి వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల కింద సాగుచేసిన పొలాలతోపాటు ఎడమ కాలువ కింద సాగు చేయడంతో వరి కోతలు ఊపందు కున్నాయి. ధాన్యాన్ని సేకరించే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

## పేదల "సన్న" బియ్యం పక్కదారి?

### మొదటి పేజీ తరువాయి..

విశ్వసనీయ సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అనుమానం రాకుండా పక్క ప్రణాళికతో ఈ దందాను కొనసాగిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో జిల్లాలో విషయం సంచలనంగా మారింది.పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జిల్లా పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు,జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సూర్యాపేట పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉన్న రేషన్ షాపులో 66 క్వింటాళ్లు, కస్తూరి బజార్‌లోని మరో షాపులో 34 క్వింటాళ్లకు పైగా బియ్యం పక్కదారి పట్టినట్లు గుర్తించారు. వెంటనే సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించగా, ఇరు శాఖల అధికారులు సమన్వయంతో రెండు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రికార్డుల్లో చూపిన లెక్కలకు పొంతన లేకుండా 100 క్వింటాళ్లకు పైగా బియ్యం తేడా ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంపై సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు గత రెండు రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా విచారణ జరిపి,వదిలేసినట్టు సమాచారం. జిల్లా వ్యాప్తంగా అక్రమాలేనా.?గత రెండు రోజులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు ఆత్మకూర్ (ఎస్) మండలం పాతర్ల పహాడ్ గ్రామంలోని మరో రేషన్ షాపులో కూడా తనిఖీలు నిర్వహించగా సుమారు 10 క్వింటాళ్ల బియ్యం కొరత ఉన్నట్లు బయటపడింది. ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్ల ఇద్దరు డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలు ఒక్క చోట మాత్రమే కాకుండా జిల్లా లోని కొన్ని రేషన్ షాప్ లలో పెద్ద ఎత్తున సన్న బియ్యం పక్కదారి పట్టిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

#### ఎవరి పాత్ర ఎంత .? :

సన్న బియ్యం పంపిణీ వ్యవహారంలో కాంట్రాక్టర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జీలు, రేషన్ డీలర్లు కుమ్మక్కై పేదలకు అందాల్సి న బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సహా సివిల్ సప్లై అధికారులు, పోలీసులు శనివారం చివ్వేంల మండల కేంద్రంలో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్ ను,సూర్యాపేట పట్టణంలోని రేషన్ దుకాణాల్లో విచారణ చేపట్టారు. విచారణకు సంబంధించిన ఫైల్ ఇప్పటికే జిల్లా ఉన్నత అధికారులకు అందించినట్లు తెలుస్తుంది.

#### సన్న బియ్యం పేరుతో కొత్త దందా..?

గతంలో ప్రభుత్వం అందించిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు పెద్దగా వినియోగించక పోవడంతో రేషన్ షాపుల వద్దే వదిలేయడం, లేదా తక్కువ ధరలకు బయట వ్యక్తులకు అమ్మడం సాధారణమైంది. అయితే, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి తెల్ల రేషన్ కార్డు దారుడికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. అయినా కూడా, కొందరు కాంట్రాక్టర్లు బినామీల పేర్లతో కాంట్రాక్టులు దక్కించుకుని, స్టాక్ పాయింట్ ఇంచార్జీల సహకారంతో డీలర్లకు కిలోకు నిర్దిష్టంగా డబ్బులు వసూలు చేస్తూ, కాగితాలపై పూర్తి లెక్కలు చూపించి, వాస్తవంగా తక్కువ బియ్యం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

#### పైరవీలు.. ఒత్తిళ్లు...

ఈ వ్యవహారంలో కీలకంగా భావిస్తున్న బడా వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి వదిలేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే, అతడిని కాపాడేందుకు కొందరు ప్రభావశీలులు రంగంలోకి దిగి చెయ్యాల్సి న పైరవీలు గట్టిగానే చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ బియ్యం వ్యాపారంతో కోట్ల రూపాయలు సంపాదించిన ఈ వ్యాపారి భారీ ఆస్తులు కూడబెట్టినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం ఒకటి రెండు రేషన్ షాపులకు పరిమితం కాకుండా పెద్ద స్థాయిలో నడుస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేదల కోసం ఉద్దేశించిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) ను దోపిడీ చేస్తున్న ఈ చీకటి రాకెట్‌ను అధికారులు కేసులు నమోదు చేసి వదిలేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## ప్రక్షాళన జరిగేనా..!

### మొదటి పేజీ తరువాయి..

సేవా నియమావళిని ఉల్లంఘించి జరిగిన బదిలీలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. ముఖ్యంగా అనవస రంగా, నియమాలకు విరుద్ధంగా ఇచ్చిన డిప్యూటేషన్లను గుర్తించి వెంటనే రద్దు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహించేందుకు సుమారుగా 568 పోస్టులు మంజురవుతే అందులో కేవలం 300 మంది సిబ్బందితోనే ప్రస్తుతం సేవలందుతున్నాయి. ఇందులోనే సుమారుగా 120 మంది సిబ్బంది తమ పలుకుబడిన ఉపయోగించు కొని వేరువేరు ప్రాంతాల్లో డిప్యూటేషన్ లపై విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఒకే అధికారికి వరుస డిప్యూటేషన్లు..

#### విచారణకు ఆదేశాలు...

ఒకే వైద్యాధికారి రెండు, మూడు సార్లు డిప్యూటేషన్లపై బదిలీ కావడం కలెక్టర్‌ను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. ఒకే వ్యక్తికి పదేపదే అనుకూల పోస్టింగులు కల్పించడం వెనుక ఉన్న కారణాలను తేల్చాలని ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశముంది.

#### మహిళా కేంద్రాల్లో పురుష వైద్యులు.. కలెక్టర్ అసంతృప్తి..

మహిళల ఆరోగ్య సేవల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాల్లో డిప్యూటేషన్ల పేరిట పురుష వైద్యులను నియమించడం మరో కీలక అంశంగా మారింది. ఈ నియామకాలు ప్రభుత్వ మార్గ దర్శకాలకు విరుద్ధమని భావించిన కలెక్టర్, దీనిపై వివరణ కోరినట్లు తెలిసింది. మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నియామకాల వెనుక ఉన్న కారణాలను తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.అసలు స్థానాలకు పంపే ప్రక్రియకు శ్రీకారం..?జిల్లాలో ప్రస్తుతం అక్రమంగా డిప్యూటేషన్లపై కొనసా గుతున్న సిబ్బందిని వారి అసలు స్థానాలకు తిరిగి పంపించే ప్రక్రియ త్వరలోనే ప్రారంభ మయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే సంబంధిత సిబ్బంది జాబితా సేకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రాధాన్యత ఆధారంగా దశలవారీగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతు న్నాయి. కలెక్టర్ కఠిన వైఖరి కారణంగా వైద్య ఆరోగ్యశాఖలో పెద్ద ఎత్తున ఆందోళన నెలకొంది. ముఖ్యంగా డిప్యూటేషన్లపై ఆధారపడి పని చేస్తున్న సిబ్బంది భవిష్యత్తుపై అనిశ్చితి నెల కొంది. కొంతమంది సిబ్బంది ఇప్పటికే తమ స్థానాల మార్పులపై అంచనాలు వేసుకుంటూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.

#### పారదర్శక విధానం దిశగా కీలక నిర్ణయాలు..

ఇకపై డిప్యూటేషన్ల వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా కఠిన మార్గదర్శకాలు తీసుకురావాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించినట్లు సమాచారం. అత్యవసర పరిస్థితులు తప్ప డిప్యూటేషన్లకు అవకాశం ఇవ్వకుండా, ప్రతి బదిలీకి స్పష్టమైన ప్రమాణాలు అమలు చేయాలని భావిస్తున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకునే అవకాశముంది.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు వైద్య ఆరోగ్యశాఖలో విస్తృత స్థాయి మార్పులకు దారితీసే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. అక్రమ డిప్యూటేషన్లపై కలెక్టర్ తీసుకుంటున్న కఠిన చర్యలతో త్వరలోనే భారీ స్థాయిలో బదిలీలు, పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లా వైద్య వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెరగడానికి ఈ చర్యలు కీలకంగా మారనున్నాయి.

## యాదాద్రిలో కొనసాగిన భక్తుల రద్దీ

### మొదటి పేజీ తరువాయి..

కనిపించారు.వసతి గదులు పూర్తిగా నిండిపోవ డంతో భక్తులు చెట్ల కింద సేన తీరారు. విష్ణు పుష్కరణిలో భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి స్వామి అమ్మవార్ల ను దర్శించు కున్నారు. ధర్మ దర్శనం శీఘ్రదర్శనం అతి శీఘ్ర దర్శనంలో క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారు భక్తుల రద్దీను దృష్టిలో ఉంచుకొని భక్తులు ఉదయాన్నే క్యులైన్ల లో నిలుచున్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ మహబూబ్ నగర్, కరీంనగర్ వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు. స్వామి అమ్మవాలను దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న దానంలో భోజనం చేసి తిరుగు ముఖం పట్టారు.

# రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

నల్లగొండ,ఏప్రిల్ 5, ప్రభాతవార్త



రబీలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ సమీపంలోని ఆర్జల బావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి తాలు,తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ" ధాన్యానికి ప్రకటించిన 2389 రూపాయలు, కామన్ వెరైటీకి 2369 రూపాయల మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 124 రైస్ మిల్లులను అనుసంధానం చేయగా, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ కొలిచే యంత్రాలు ,తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిందని, అంతేకాక సెంటర్ ఇన్చార్జిలకు ఇదివరకె ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సీనియార్టీ ప్రకారం సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ నెల 2 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల సందర్భంగా చిట్యాల మండలం, ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రబీలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనాలని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని రైస్ మిల్లర్లతో ఇది వరకే విజ్ఞప్తి చేయడం జరిగిందని, అనవసరంగా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన రైస్ మిల్లర్లతో కోరారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తహసిల్దార్ పరుశురాం ఉన్నారు.

# విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ బాధ్యతయుతంగా మెలగాలి

ఎం జీ యూ వి సి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 05** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహనీయుల జయంతి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ బాధ్యతయుతంగా మెలగాలని సూచించారు. వ్యక్తులు వ్యక్తిగతంగా తాము అభివృద్ధి చేసుకున్నప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుంది అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ఆశాదీపం విశిష్టమైన పార్లమెంటేరియను, మహా మేధావి, వెయ్యి మందిలో ఉన్నా తన ప్రత్యేకతను నిరూపించుకున్న వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య అంజిరెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశం ఆహార సంక్షోభం ఎదుర్కొంటున్న పుడు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం లాంటి సంస్కరణలు తీసుకొచ్చిన క్రాంతిదర్శి. అంటరానితనం అవమానాలను లెక్కచేయకుండా



దేశ ఉప ప్రధానిగా ఎదిగిన మహోన్నత నాయకుడిగా కొనియాడారు. ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం విశ్వవిద్యాలయ సమన్వయకర్త డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి సభ అధ్యక్షత వహించారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సాగర్, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ మ్యాథరి ఆనంద్, డాక్టర్ కట్ల కిరణ్మయి, సబవత్ రమేష్ నాయక్, అనిల్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొని డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నేడు మండలంలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్

**కట్టంగూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త,**



కట్టంగూరు మండలంలో ఐ.కే.పీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ప్రారంభి స్తారని కట్టంగూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు అయిటి పాముల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారని, అనంతరం చెరువు అన్నారం, గార్లబాయి గూడెం, కురుమర్తి, కట్టంగూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి స్తారన్నారు. ఆ తర్వాత ముత్యాలమ్మ గూడెం, ఎరసానిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని పెద్ది సుక్కయ్య గౌడ్ వివరించారు. కవున కట్టంగూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతు సోదరులు, కార్యకర్తలు, అభిమానులు, అందరు పాల్గొనవలసినదిగా కోరారు.

# సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళి



**నకిరేకల్, ప్రభాతవార్త ఏప్రిల్ 5,** సామాజిక న్యాయం, సమానత్వం సాధనతో పాటు పేదల అభ్యున్నతికి మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ పురపాలిక కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. భారత స్వాతంత్ర్య సమరంలో జగ్జీవన్ రామ్ చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. మహాత్మా గాంధీ ఆలోచనలతో ప్రేరణ పొందుతూ సమాజంలోని అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేశారన్నారు. కేంద్ర మంత్రిగా, ఉపప్రధానిగా ఆయన దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. జగ్జీవన్ రామ్ చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజన్ నాయకుల సమావేశం

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 05



భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్, బహుజన ఫిలాసఫీ స్కాలర్ హరిబాబు, స్టేట్ కోఆర్డినేటర్ దయానంద రావును నల్గొండ జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ మేడి వాసుదేవ్ ఆధ్వర్యంలో డాక్టర్ గాద వంశీధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిపిన దిలీప్, మేడి అశోక్ తదితర బహుజన నాయకులు సమావేశమై పేద ప్రజల అభివృద్ధికి అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన ఆయన సేవలను స్మరించుకుని కొనియాడారు.

# ఘనంగా బొమ్మగాని మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

కట్టంగూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన ఏడవ వార్డు సభ్యుడు, యూత్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మగాని మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, యర్కల శశిధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ అయితగోని నరసింహ గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, గుండు శేఖర్ గౌడ్, కోలా భోలేషావలీ, కొంపెల్లి సైదులు గౌడ్, గంటకంపు లింగయ్య, మద్దెల గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# బ్రాహ్మణపల్లి రేషన్ డీలర్ పై కేసు నమోదు

డిండి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త,



గుండ్లపల్లి (డిండి) మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామ రేషన్ డీలర్ పై (6ఎ) కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారి ముబీన్ తెలిపారు. రేషన్ దుకాణంలో స్టాక్ లో చూపిన లెక్కకు మించి, అధికంగా ఉన్న బియ్యాన్ని గుర్తించి రేషన్ షాప్ ను సీజ్ చేసి, డీలర్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# యువత క్రీడలలో రాణించి ప్రతిభ చాటాలి

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 5, ప్రభాత వార్త :



విద్యార్థి యువత క్రీడలలో రాణించి ప్రతిభ చూపాలని ఆల్ ఇండియా కబడ్డీ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ టెక్నికల్ కమిటీ చైర్మన్ కె జగదీష్ యాదవ్ అన్నా రు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ఏర్పాటుచేసిన సచిన్ స్పోర్ట్స్ వేర్ దుకాణాన్ని మున్సిపల్ చైర్మన్ దొంతకాని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. క్రీడల వల్ల శారీ కదా ఆరోగ్యంతో పాటు ఎన్నో ఉపాధి అవకాశాలు కూడా ఉన్నాయని అన్నారు. నేడు రాష్ట్రంలో దేశంలో అనేక క్రీడలకు ప్రాధాన్యత పెరిగింద ని అవకాశాలను అందిపుచ్చుకొని రాణించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కబడ్డీ ఫెడరేషన్ టెక్నికల్ కమిటీ కన్వీనర్ తెలుగు టైటాన్స్ ఫౌండర్ అండ్ కోచ్ కే జగ్మోహన్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామనేని భూలోకరావు, జాయిం ట్ సెక్రటరీ గట్టయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ నామ నరసింహారావు, చక్కర వీరారెడ్డి, ముడెం గోపిరెడ్డి, కోతి సంపత్ రెడ్డి, కలకండ జయరాజ్, రమేష్, అశోక్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు

# భక్తి భావంతో హిందూ సమ్మేళనం.

**మఠంపల్లి. ఏప్రిల్ 05 ప్రభాతవార్త:**



మఠంపల్లి మండల కేంద్రంలో సనాతన ధర్మ సేవా సమితి మఠంపల్లి వారిచే హిందూ సమ్మేళనం కార్యక్రమం భక్తి భావంతో కొనసాగింది మండల కేంద్రంలోని రామాలయం మండపం వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ శివశక్తి భైరవ శక్తిపీఠం శివపురం బెల్లంకొండ మండలం పల్నాడు జిల్లా వాస్తవ్యులు శ్రీశ్రీ ఏడుకొండలు శాస్త్రి మహారాజ్, ఆరోగ్య భారతి క్షేత్ర సంయోజనం శ్రీ కుమారస్వామి మఠంపల్లి గ్రామ సర్పంచ్ ఏశ మల్ల వీరలక్ష్మి పాపయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఏడుకొండల శాస్త్రి మహారాజ్ మాట్లాడుతూ హిందూ మతం యొక్క ప్రాశస్త్యత గురించి ప్రసంగించారు. ముందుగా ప్రధాన రహదారి వద్ద నుండి ముఖ్య అతిథులను కోలాట భజనలు తదితర భక్తి విభారి కార్యక్రమాలతో ఘనంగా స్వాగతం పలికారు భక్తులు హిందూ సమ్మేళనం కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హిందువులు పాల్గొన్నారు.

## ఏ ఈ ఓ ల శాఖల మార్పులు చేసిన ఈవో

యాదగిరిగుట్ట ఏప్రిల్ 05 (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం లోని డీఈవో,ఏఈవోల శాఖల మార్పులు చేసినట్టు దేవస్థానం ఈఓ భవాని శంకర్ తెలిపారు. కొత్తగా నియమించబడ్డ డీఈఓ నవీన్ కుమార్ ప్రసాద విక్రయశాల విభాగములతో పాటు ఉప కార్య నిర్వహణ అధికారి విధులను నిర్వహించే ఆయనకు దేవస్థానం ఉప కార్య నిర్వహణ అధికారి విధులతో పాటు ప్రధాన కార్యాలయం విధులను కూడా అప్పగించింది. అలాగే ఏ ఈ ఓ ( సహాయ కార్య నిర్వహణ అధికారి ) ప్రధాన ఆలయం, శివాలయం, ప్రచార శాఖ, డోనర్ సెల్, ప్రధాన కార్యాలయం, విధులను నిర్వహించిన ఏఈఓ గజ్వేల్ రఘుకు గదులు, సత్యనారాయణ స్వామివ్రతాలు, వాహన పూజలు, గోశాల,కొండ దిగువన బస్సుల నిర్వహణ, కొండపైకి వాహన ప్రవేశం, కొండ దిగువన సానిటేషన్, ఘాట్రోడ్ల సానిటేషన్, పాత గుట్ట దేవాలయం,వైటిడిఏ కు సంబంధించిన చట్టం మరియు నియమాల రూపకల్పన నోటిఫికేషన్, మొదలగునవి వాటితో పాటు దబగుంటపల్లి దత్తత దేవాలయాలు, ఎస్టేట్స్ మొదలగునవి దేవస్థానం అప్పగించింది. అలాగే ఏఈఓ శంకర్ నాయక్ ప్రస్తుతం గదులు, సత్యనారాయణ స్వామి వ్రతావములు, వాహన పూజలు, బస్సుల నిర్వహణ విధులను నిర్వహించిన ఏవో శంకర్ నాయక్ కు ప్రధాన ఆలయం, శివాలయం, ప్రచార శాఖ, డోనార్ సెల్, మరియు ప్రోటోకాల్ శాఖలను అప్పగించింది. అలాగే వేములవాడ నుంచి బదిలీ పై వచ్చిన మహేష్ ఏఈఓ కొండపైన మరియు కొండ దిగువన దేవస్థానమునకు సంబంధించిన అన్ని ప్రాంతాలలో సానిటేషన్ నిర్వహణ పాతగుట్ట,గోశాల, దబగుంటపల్లి విధులను నిర్వహించిన ఆయనకు దేవస్థానం ప్రసాద విక్రయశాల విభాగం మరియు అమ్మకం విభాగంతో పాటు కొండపైన సానిటేషన్ నిర్వహణ,కొండపైన బస్సుల నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. దేవస్థానంలో పరిపాలన సౌలభ్యం కోసం ఈ మార్పులు చేసినట్టు దేవస్థానం ఈవో భవాని శంకర్ తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని



యాదగిరిగుట్ట ఏప్రిల్ 05 (ప్రభాతవార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికి గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ఆమె ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం ఆమెకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వదినం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్రాచార్యులు మంగళగిరి నరసింహమూర్తి వజ్జల లక్ష్మణాచార్యులు, శ్రీధరాచార్యులు ఆలయ అధికారి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అలేఖ్య ఆలపించిన సంగీత విభావరి

యాదగిరిగుట్ట ఏప్రిల్ 05, (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల ఆహ్లాదం కోసం ప్రతి ఆదివారం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం హైదరాబాద్ కు చెందిన ద్వారం మ్యూజిక్ అకాడమీ వారిచే ఆలపించిన సంగీత విభావరి భక్తులను ఎంతో ఆకట్టుకుంది ముఖ్యంగా ఈ సంగీత కార్యక్రమంలో కుమారి కావ్య అలేఖ్య ఆలపించిన సంగీత కార్యక్రమం భక్తులను ఎంతో ఆకర్షించింది.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో భారతదేశ తొలి ఉప ప్రధాని, సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, అధికారులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంటరానితనం నిర్మూలనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. దళితుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, తాసిల్దార్ సూరయ్య, హెడ్ కానిస్టేబుల్ అప్పారావు, నాయకులు బాణాల నాగరాజు, నాగవరపు రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

కోదాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :



అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడలో స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత దేశ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు తది తరులు పాల్గొన్నారు. తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో.. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా పట్టణంలో బాబు జగ్జీవన్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్మిక అధ్యక్షులు చింతాబాబు మాదిగ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పార్లమెంట్లో దళితులకు 15 రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. అంతేకాకుండా కార్మిక శాఖ మంత్రిగా ఉన్నత స్థాయి పదవులు చేసి, ఉప ప్రధాని మంత్రిగా చేసిన జగ్జీవన్ రామ్ వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, బాణాల అబ్రహం మాదిగ, పిడమర్తి బాబురావు, సోమపంగు శ్రీను, చింతా వినయ్ పాల్గొన్నారు.

## పెనుయేలు చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ



మునగాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :

మండలంలోని పలు గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెనుయేలు చర్చిలో ఆర్చ్ బిషప్ డాక్టర్ జె.సుదర్శనం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పునరుద్దానం పై భక్తులకు వివరించారు. చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. లోక రక్షకుడు యేసుక్రీస్తు శిలువలో మరణించి మూడవ రోజున తిరిగి లేచిన దినాన్ని పురస్కరించుకొని ఆదివారం యేసు పునరుత్థాన దినాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాలలోని చర్చిలలో ఉదయం 4 గంటలకే కొవ్వొత్తులు వెలిగించి ఇండ్ల వద్ద నుండి మనయేసు లేచెను మనకెంతో ఆనందం అంటూ కీర్తనలు పాడుచూ చర్చిల్లోకి వెళ్లి స్తుతించారు. యేసు శిలువపై మరణం ఎంతో పవిత్రమైందని అన్నారు. శిలువ మరణం ఫలితంగా పాపాలు క్షమించబడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ జె జె సామ్యూల్ సన్, సంఘపెద్దలు కె.రాజు, కరుణమ్మ, కరుణాకర్, సువార్తరాజు, కె. ఉపేందర్, నిరీక్షన్, సంతోషమ్మ, తబిత, రాహెలమ్మ, తిరపమ్మ, ఎల్. రాజు తదితరులు పాల్గొన్నారు.




## బస్సు సౌకర్యం కల్పించాలి

నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:

సూర్యాపేట నుంచి నేరుగా నడిగూడెం బస్సు సౌకర్యం కల్పించాలని మండల భారత రాష్ట్ర సమితి నాయకులు ఎస్కే జలీల్ కోరారు. నిత్యం ఎంతోమంది మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రమైన సూర్యాపేటకు వెళ్లి వస్తుంటారని నేరుగా బస్సు సౌకర్యం లేదు పోవడంతో బరాకత్ కూడా వరకు చేరుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. సూర్యాపేట నుంచి ఎంతోమంది ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు విధి నిర్వహణ నిమిత్తం నడిగూడెం వచ్చి వెళ్తున్నారని అన్నారు. నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. అదేవిధంగా ఖమ్మం నుంచి నాయకన్ గూడెం మీదుగా నడిగూడెం కు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. రహదారిని విస్తరించడంతో ఎంతోమంది ప్రయాణికులు నిత్యం రామచంద్రపురం మీదుగా ఖమ్మం వెళ్తున్నారని నేరుగా బస్సు లేకపోవడంతో నాయకన్ గూడెం చేరుకొని అక్కడనుండి ఖమ్మం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నడిగూడెం నుండి ఖమ్మం వెళ్లే రహదారి కూడా విస్తరించడంతో ప్రయాణానికి సౌకర్యంగా ఉందన్నారు. గతంలో ఆర్టీసీ అధికారులకు విన్నవించినప్పటికీ స్పందించలేదని వెంటనే అధికారులు సూర్యాపేట నుంచి నడిగూడెంకు, ఖమ్మం నుండి నడిగూడెం కు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

## 10 నుంచి వార్షిక పరీక్షలు

నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:

ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఈ నెల 10 నుంచి వార్షిక పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ ఏ 2 ఈ నెల 10న ప్రారంభించి 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ విడుదల చేశారు. ఈనెల 18వ తేదీ నాటికి ఏడవ తరగతి 20వ తేదీన 8, 9 తరగతులకు పరీక్షలు పూర్తి చేయనున్నారు. ఈనెల 21 నాటికి మూల్యాంకనం పూర్తి చేసి ఫలితాలను ప్రోగ్రెస్ కార్డుల్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఈనెల 23న పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ఫలితాలను ప్రకటించాలి. ఈనెల 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించారు. పరీక్షల నిర్వహణకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు.

## ఉపాధ్యాయ శిక్షణకు దరఖాస్తులు

నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

:ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత రెండు సంవత్సరాల ఉపాధ్యాయ శిక్షణ కోర్సుల్లో చేరేందుకు డి ఈ ఈ సెట్ ప్రకటన ప్రభుత్వం జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలు, ప్రైవేటు ఆన్ ఎయిడెడ్ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ సంస్థల్లో రెండు సంవత్సరాల కోర్సుల్లో ప్రవేశం కోసం ఆన్లైన్ లో ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఆన్లైన్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 17, 18 తేదీలలో దరఖాస్తుల్లో మార్పులు చేసుకునే అవకాశం కల్పించారు. మే 21, 22 తేదీల్లో ప్రవేశ పరీక్ష ఉంటుంది. మే 30న ఫలితాలు విడుదల చేసి జూన్ 1 నుంచి 5 వరకు ధృవపత్రాలను పరిశీలించి జూన్ 14న అర్హులైన అభ్యర్థులకు సీట్లు కేటాయించి జులై 1న తరగతులను ప్రారంభించనున్నారు. ప్రవేశ పరీక్ష ఆంగ్లం, ఉర్దూ, తెలుగు మాధ్యమాల్లో నిర్వహిస్తారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడాలని ఆసక్తి ఉన్న అభ్యర్థులు డి ఈ ఈ సెట్ కు దరఖాస్తులు చేసుకోవాలి. 202628 విద్యా సంవత్సరానికి గాను నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ అందుకు సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటర్ లో కనీసం 50 మార్కులు సాధించిన వారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 45 మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఈ సంవత్సరం సెప్టెంబర్ ఒకటి నాటికి విద్యార్థుల వయసు 17 సంవత్సరాలు నిండి ఉండాలి. ఆంగ్లం, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో బోధన ఉంటుంది. ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ, రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిస్తారు. అభ్యర్థులు రూ. 500 ఫీజు తో ఆన్లైన్లో దరఖాస్తులు ఏప్రిల్ 15 నాటికి చేసుకోవాలి.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**పెద్దవూర ఏప్రిల్ 5 ప్రభాత వార్త**

డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా పెద్దవూర జాతీయ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో పెద్దవూర ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పెద్దవూర జాతీయ నాయకుల విగ్రహాల నిర్మాణ కమిటీ వ్యవస్థాప అధ్యక్షులు పులిమాల కృష్ణారావు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రాం గారు దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. సామాజిక సమానత్వం, విద్యా అభివృద్ధి మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర జాతీయ నాయకుల విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపకులు పులి మాల కృష్ణారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆదెపు నాగార్జున మాదిగ, పెద్దవూర మండల ఆర్ ఐ హైమద్, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ హైమద్ అలీ, సామాజిక కార్యకర్త తగరం శ్రీను, సంగారం గ్రామ సర్పంచ్ ఈశం రమేష్, జాతీయ విగ్రహాల కమిటీ మెంబర్స్ కుక్కముడి ముత్యాలు గారు, బొంగరాల వెంకటేశ్వర్లు గారు, బుడిగపాక సత్యనారాయణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్ వార్త

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**ప్రభాతవార్త:. త్రిపురారం, ఏప్రిల్ 5. ప్రభాతవార్త:.**

ప్రస్తుత యాసంగి సీజన్లో ఆయకట్టు ఆయకట్టేతర ప్రాంతాల్లో సాగు చేస్తున్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వపరంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ అన్నారు. ఆదివారం స్థానిక కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం రాసు లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు మొదలుపెట్టి 15 రోజులు కావస్తున్నప్పటికీ రైతులు తమ సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని విక్రయించేందుకు ఐకెపి, పాక్స్ ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక శ్రద్ధతో సరైనసమయంలో అవసరం ఉన్న చోట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. నిర్ణీత సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని మిల్లర్లకు విక్రయించడంతో వారు సిండికేట్ గా మారి మద్దతు ధర కన్నా తక్కువ.. 2300 కే ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. యాసంగిలో సకాలంలో రైతుబంధు డబ్బులు ఇవ్వకపోగా గత వేసంగి సీజన్ లో విక్రయించిన ధాన్యానికి బోనస్ డబ్బులు సరిగా ఇవ్వలేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందించడంలో ప్రభుత్వ పెద్దలు విఫలమయ్యారని, ఫిట్నెస్ పేరుతో ముఖ్యమంత్రి వచ్చిరాని ఆటలాడుతూ రైతులను గాలికి వదిలేసార న్నారు. రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం మొ ద్దు నిద్ర వీ డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మద్దతు ధరకు ధాన్యం కొనుగోళ్లు జరుపకుంటే బీఆర్ఎస్పక్షాల ఉద్యమిస్తామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు భైరం కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, దస్తగిరి, యాదయ్య, నాగయ్య, నగిరి వెంకన్న, రామారావు, విజయ్, కోటిరెడ్డి తదితరులున్నారు



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాత వార్త**



**మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాతవార్త**

పంచాయతీ కార్యాలయం లో,ఆయన చిత్ర పటానికి పూల మాలవేసిన సర్పంచ్ ఆరూరి నరేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రం లో జన్మించిన జగ్ జీవన్ రాం, 1935 సంవత్సరంలో దళితుల అభ్యున్నతి కోసం "ఆల్ ఇండియా డిప్రెసెస్ క్లాస్ లీగ్" ను స్థాపించి అనగారిన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని, భారత ప్రభుత్వం లో, మొదటి ఉప ప్రధానిగా,రక్షణ మంత్రి గా,వ్యవసాయమంత్రి గా, కార్మిక శాఖ మంత్రి పని చేశారని, ఆయన కూతురు మీరాకుమార్ కూడ, లోక్ సభ స్పీకర్ గా దేశ ప్రజలకు సేవలందించారని తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్, పంచాయతీ కార్య దర్శి షేక్ ఖాసీం,పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**త్రిపురారం,ఏప్రిల్ 5. ప్రభాతవార్త:.**

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గుండెబోయిన సైదులు యాదవ్, కార్యాలయ సిబ్బంది రమేష్,ముత్యామమ్మ,జిపిఒఅవి రేండ్ల సైదులు, శంకర్ తదితరులున్నారు. భారతమా జీ ఉప ప్రధా ని, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు దళితుల అభ్యున్నతి కొరకు అహర్నిశలు శ్రమించిన మహా నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భైరం కృష్ణ, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి,బొల్లం సైదులు, బురాన్, జంగిలి శ్రీనివాస్, తిరుపతయ్య, యాదయ్య,హెడ్ కానిస్టేబుల్ బొంగరాల వెంకటేశ్వర్లు తదితరులున్నారు

## ఘనంగా డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్జయంతి వేడుకలు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 5**



స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త, రాజకీయవేత్త భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ, జయంతి వేడుకలను మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎస్సీ అసోసియేషన్ భవనంలో ఉద్యోగులు జయంతి కార్యక్రమం నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాబు జగ్జీవన్ రామ్ సమతా ప్రాంగణంలో ఎస్సీ ఎస్టీ బీసీ , మైనారిటీలు సంయుక్తంగా మహారాజుల సేవా సంఘానికి మద్దతుగా పలువురు పెద్దలు మాట్లాడుతూ... భారత పార్లమెంటులో జగ్జీవన్ రామ్ చేసిన ప్రసంగాలను వారు కేంద్ర మంత్రిగా చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. మహా రాజుల సేవా సంఘం సేవా కార్యక్రమాలు ఇక ముందు కూడా ఇలాగే కొనసాగాలని అభినందించారు.తరువాత అక్కడే మూడురోడ్ల కూడలిలో ప్రయాణికులకు, బాటసారులకు సంఘం వారు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు జ్యోతిభాపూలే సంఘం ప్రసాద్,బీసీ సంఘం రామదాసు, ఐదవ వ వార్డు కౌన్సిలర్ సాగర్ బాబు,మాజీ వైస్ చైర్మన్ రఘువీర్ బిన్నీ ,కోటేశ్వర రావు,పిల్లి శీను, అలుపూరు.శీను, చంద్రమౌళి మంద.సంజీవయ్య ,వగిడి యోహాను,రమణ,ఆదాస్.విక్రమ్, నాగార్జున,కొమ్ము రామదాసు, రాజేష్,రామస్వామి,నకిరేకంటి సైదులు,ఆత్మకూరి బాలకృష్ణ,నక్క కిషోర్, మరియు మహారాజుల సేవా సంఘం సభ్యులు పుల్లారావు, బద్రి, వీరబాబు లు ఉన్నారు

## విజయవంతంగా పండిట్ దీన్ దయాళ్ శిక్షణ తరగతులు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ( బీజేపీ ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహాభియాన్ 2026లో భాగంగా,బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆదివారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో పాల్గొన్న బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నర్సింహా, బీజేపీ సాగర్ నియోజకవర్గం యువ మోర్చా కన్వీనర్ కడియం సైదులు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఐటికాల జాన్ రెడ్డి. మండల నాయకులు పల్నాటి రామ్ రెడ్డి,వేముల లక్ష్మణ్,గుడుగుంట్ల శ్రీను, నాగరాజు, దశరథ,సాయి రెడ్డి, మహేష్ తదితరులున్నారు

### లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చాంద్ పాషా

**మిర్యాలగూడ ఏప్రిల్ 5: ది మిర్యాలగూడ**



లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం డి చాంద్ పాషా ఆరో సారి ఎన్నికయ్యారు. ఆదివారం అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష హోదాకి ఎండి చాంద్ పాషా, మల్లా రెడ్డి లు పోటీపడగా పది ఓట్ల ఆధిక్యంతో చాంద్ పాషా గెలుపొందాడు. ప్రస్తుతం లారీ ఓనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న చాంద్ పాషా అధ్యక్షులుగా విజయం సాధించడం పట్ల పలువురు లారీ యజమానులు అభినందనలు తెలిపారు. లారీ యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను తాహిర్, నాహీద్ సన్మానించారు.

## యోగాతో మానసిక ప్రశాంతత





**చందూరు,ఎప్రిల్5,ప్రభాతవార్త:**

చందూరు మున్సిపల్ కార్యాలయములో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం "హ్యాపీ సండే"కార్యక్రమములో భాగంగా గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్కూల్ విద్యార్థులతో యోగా కార్యక్రమమును నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయాలని,యోగా చేయడంవలన ఆరోగ్యంగా ఉండడంతోపాటు శారీరకంగా,మానసికంగా ఎంతో సంతోషంగా ఉంటామని తెలిపారు.ప్రతినిత్యం యోగాను విద్యార్థులు అలవాటు చేసుకోవాలని అన్నారు.యోగా చేయటం వలన మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం,మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు,సామ సుజాత యాదవ రెడ్డి,జెల్ల ధనమ్మ శ్రీనివాస్,కొండ్రెడ్డి మధు,కోడి సుష్మ వెంకన్న,కటకం రమేష్,అయుష్ యోగ నిర్వాహకులు ఇడికూడ వెంకటేష్,వార్డు ఆఫీసర్స్ శ్రీరాములు,సాయి రామ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్‌రెడ్డి,బిల్ కలెక్టర్లు మహేష్,రమేష్,మంజుల,మెప్మా సిబ్బంది,పాఠశాల విద్యార్థులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన తండాలలో తీరిన తాగునీటి కష్టాలు



**మర్రిగూడ,ఎప్రిల్5,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తూర్పుతండా గిరిజనుల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.గత కొన్ని ఏళ్లుగా మరమ్మత్తుకు గురై నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ బోరు నూతన మోటార్‌ని ఆదివారం సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ ప్రారంభించారు. తండాలోని త్రాగునీటి ఎద్దడిని గమనించి నీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల దాహార్తిని తీర్చారు సర్పంచ్.ఏళ్ల తరబడి మూలనపడ్డ పెద్దమోటార్‌ను బాగు చేయించి,తమకు నీటి సౌకర్యం కల్పించినందుకు తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. .బడుగు బలహీన వర్గాల్లో అభివృద్ధిని నింపేందుకే సర్పంచ్‌గా ఎన్నికయ్యారని గిరిజనులవాసులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నల్ల చంద్రశేఖర్ గౌడ్,ముద్దం శ్రీరాములుగౌడ్, భీమ్జి,పరమేష్,కుమార్,తరుణ్ ,సంతోష్,మోహన్,సక్రు, చందూ,బోయపల్లి శ్రీరాములుగౌడ్,వీరమల్ల గణేష్‌గౌడ్, పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



**మర్రిగూడ,ఎప్రిల్5,ప్రభాతవార్త:**

మర్రిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప ప్రధాన మంత్రి,సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్‌గౌడ్‌పూలమాలలువేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంపీగా,కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.సమాజంలో అణగారిని వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నల్ల చంద్రశేఖర్ గౌడ్,మహేశ్వరం సతీష్,పందుల రాములుగౌడ్,చెరుకు శ్రీరాములుగౌడ్, బట్టు చంద్రశేఖర్,ఈద రాములు,అమంచ రమేష్ ,యండి అశ్వక్,నల్ల మధు,వీరమళ్ళ గణేష్,తదితరులు పాలొన్నారు.

## వడ్లు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**మర్రిగూడ, ఎప్రిల్5 ,ప్రభాతవార్త:**



మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేసి,రైతులను నకాలంలో ఆదుకోవాలని బి.సి సంక్షేమ సంఘం మర్రిగూడ మండల అధ్యక్షులు, మండల రైతు సంఘం అధ్యక్షులు చెరుకు శ్రీరాములు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ గత వానాకాలం సీజన్లో రైతులు వరిపంటను కోసి కుప్పలు పోసిన తర్వాత సెంటర్లను ఓపెన్ చేయడంతో రైతులు వరి కుప్పలుగా పోసి ఆరబెట్టి ధాన్యాన్ని చాలా రోజులు నిల్వ ఉంచి అనేక ఇబ్బందులు ఎదురుకోవడంతో తీవ్రంగా నష్ట పోయారన్నారు.కాబట్టి కోతలకు ముందే సెంటర్లు ఓపెన్ చేసి సిద్ధంగా ఉంచినట్లయితే రైతులు ఏలాంటి నష్టపోకుండా ధాన్యాన్ని ఆరబెట్టుకొని అమ్మడానికి ఉంచుతారని అలాగే రైతులకు కనీస వసతులు అయిన టెంట్లు,తాల్పిన్ కవర్లు,త్రాగునీరు సదుపాయం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నల్ల చంద్రశేఖర్‌గౌడ్,బట్టు చంద్రశేఖర్ యాదవ్,అశ్వక్,ఆమంచ రమేష్,బోయపల్లి శ్రీరాములుగౌడ్,వీరమల్ల గణేష్, నల్ల మధు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు,గొప్ప సంఘసంస్కర్త



**మర్రిగూడ,ఎప్రిల్5,ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప ప్రధాన మంత్రి,సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్‌గౌడ్‌పూలమాలలువేసి నివాళులు అర్పించారు సర్పంచ్ మాట్లాడుతూ ఎంపీగా,కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధాని గా బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.సమాజంలో అణగారిని వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నల్ల చంద్రశేఖర్ గౌడ్,మహేశ్వరం సతీష్,పందుల రాములుగౌడ్,చెరుకు శ్రీరాములుగౌడ్, బట్టు చంద్రశేఖర్,ఈద రాములు, అమంచ రమేష్ ,యండి అశ్వక్,నల్ల మధు,వీరమళ్ళ గణేష్, పాలొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

**నాంపల్లి,ఎప్రిల్5,ప్రభాతవార్త:**



దేశ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన బాబు జగ్జీవన్‌రామ్ 119 జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాలు,దళిత సంఘాల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించారు. భారతదేశ రాజకీయాలలో ఒక విశిష్ట స్థానం సంపాదించి,పేదలు, దళితులు, వెనుకబడినవర్గాల అభ్యున్నతికి విశేషంగా బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారని,సమానత్వం,న్యాయం, సామాజిక సమగ్రత కోసం నిరంతరం పోరాడారని కొనియాడారు.ఆయన ఆలోచనలు,సేవలు నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.దేశ నిర్మాణంలో ఆయన చేసినసేవలను స్మరించుకుంటూ,ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. ఆయన 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా కొనసాగా డని, ఆనాటి అసమానత కుల వ్యవస్థని వ్యతిరేకించిన మహానుభావుడని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రజలు అందరూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని,సమాజంలో సమానత్వం సౌభ్రాతృత్వాన్ని పెంపొందిం చడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ బుషిపాక నరసింహ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి,త్రివేణి సంగమం చైర్మన్ ఈదే శేఖర్,అడ్వకేట్స్ కోరె కిషన్,కోరె శ్రీనివాస్, ఉపాధ్యాయులు గాదెపాక వేలాద్రి,తిరుమణి శ్రీనివాస్, ఉద్యోగస్తులు కోరె యాదగిరి,కోరే అశోక్, గాదెపాక శ్రీరాములు,సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత,ప్రజా సంఘాల నాయకులు గిరి స్వామి,సుదర్శనచారి, రాజు,సురేందర్, రాంబాబు, గాదెపాక సంజీవ, కొండ ల్, గాదెపాక ప్రవీణ్,పెరుమాండ్ల వెంకటయ్య, ఏదుళ్ళ యాదగిరి, నరేష్,ప్రశాంత్, గడ్డం అంజి,యాదయ్య,నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



**చందూరు రూరల్,ఎప్రిల్5, ప్రభాతవార్త:**

చందూరు మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధులు,భారత తొలి దళిత ఉప ప్రధాని దళితజాతి అభివృద్ధికై ఎంతో కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు మాదిగ సంఘాల నాయకుల ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కురుపాటి గణేష్,కురుపాటి సుదర్శన్,ఇరిగి వెంకటేశం,అన్నెపర్తి యాదగిరి,ఇరిగి శంకర్, ఆడెపు పరమేష్,కురుపాటి శ్రవణ్,శాక నర్సింహా, రామ్మోహన్,బుచ్చాల ప్రవీణ్,తాడిశెట్టి సంతోష్,ఇక్బాల్, పాల్గొన్నారు..

## పెట్రోల్ బంక్ బంద్ ఉంటే లైసెన్స్ రద్దు చేస్తాం......

**చందూరు రూరల్,ఎప్రిల్5,ప్రభాతవార్త:**



పెట్రోల్ బంక్‌లను ఇష్టానుసారం నిర్వహిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని పౌర సరఫరాల శాఖ డిటీ మాచన రఘునందన్ తెలిపారు.పెట్రోల్ బంక్‌ల సేవలో 48గంటల అంతరాయం ఏర్పడినా దానికి సైతం నోటీస్ జారీ చేస్తామన్నారు.నెల రోజులపాటు బంక్ బంద్ ఉంటే,లైసెన్స్ రద్దు దిశగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. బంక్‌లు ఎందుకు మూసి ఉన్నాయని చమురు సంస్థలను కూడా ఆరా తీయడం జరుగుతుందని అన్నారు.సమస్యలు ఏవైనా పెట్రోల్ బంక్‌ను నిరవధికంగా 2,3వారాలు మూసి ఉంచరాదని అన్నారు.వడ్ల సేకరణ సమయంలో పెట్రోల్ బంక్‌లు మూసి ఉండటం రవాణాకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు.

## పేదప్రజల కోరిక ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరింది...



**చందూరు,ఎప్రిల్5,ప్రభాతవార్త:**

ప్రజా ప్రభుత్వంలో పేదప్రజల కోరిక ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరిందని చందూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.ఆదివారం చందూరు మున్సిపాలిటీలో గల 3వ వార్డుకు చెందిన గంజి భ్రమరాంభ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమములో శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వలన నిరుపేదలకు సొంత ఇంటికల నెరవేరిందని,ఇండ్ల వలన పేదప్రజలకుఎంతో మేలు చేకూరిందని,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు గొప్ప వరమని అన్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం పేద ప్రజలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల కోరిక ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరిందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమములలో మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం,మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కౌన్సిల్‌సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,బుషిపాక వాసు,సామ సుజాత యాదవ రెడ్డి,జెల్ల ధనమ్మ శ్రీనివాస్,కొండ్రెడ్డి మధు,కోడి సుష్మ వెంకన్న,కటకం రమేష్,వార్డు ఆఫీసర్స్ శ్రీరాములు,సాయి రామ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్‌రెడ్డి,బిల్‌కలెక్టర్స్ మహేష్,రమేష్,మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల ఉపాధికి నష్టం కలిగించే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

### టెస్కో ద్వారానే కొనుగోళ్లు జరపాలి

### ఎమ్మెల్యే వేములకు చేనేత కార్మికుల వినతి



**నకిరేకల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** నేతన్నల ఉపాధిని దెబ్బతీసే ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ టెస్కో ద్వారా కొనుగోళ్లు కొనసాగించాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, కార్మికులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేసి మాట్లాడారు. దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలోని విద్యార్థుల యూనిఫాంలు, దుప్పట్ల తయారీ బాధ్యతను టెస్కో ఆధ్వర్యంలో రాష్ట్ర చేనేత సహకార సంఘాలే నిర్వహిస్తున్నాయని తెలిపారు. అయితే 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.105.50 కోట్ల విలువైన యూనిఫాం టెండర్‌ను రద్దు చేసి ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయం నేతన్నల పొట్టకొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా చేనేత సహకార సంఘాలు నష్టాల్లో కొనసాగుతున్నాయని, పనుల లేమితో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆర్డర్లు నిలిపివేయడం దారుణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్న విద్యాశాఖతో పాటు ఇతర సంక్షేమ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లను కూడా నిలిపివేయడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొన్నదన్నారు. ప్రభుత్వం తక్షణమే పునరాలోచన చేసి, ప్రైవేట్ సంస్థలకు టెండర్లను రద్దు చేసి టెస్కోకు అప్పగించాలని, అన్ని శాఖల నుంచి వచ్చే ఆర్డర్లను చేనేత సహకార సంఘాలకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దీని ద్వారా సంఘాల అభివృద్ధితో పాటు నేతన్నల ఉపాధి కాపాడబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు చిలుకూరి లక్ష్మీనరసయ్య, మాజీ అధ్యక్షుడు రావిరాల మల్లయ్య, సంఘం డైరెక్టర్లు గంజి ఎల్లయ్య, జిల్లా లక్ష్మీనారాయణ, కొంపెల్లి పద్మ, గుర్రం చంద్రమ్మ, సక్కుబాయి, పులిపాటి నాగయ్య, పశుపతి మిర్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, ప్రభాతవార్త ఏప్రిల్ 05,** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. కేతేపల్లి మండల కేంద్రంతో పాటు చీకటిగూడెం, తుంగతుర్తి, కొప్పోలు, ఇనుపాముల, చెర్కుపల్లి గ్రామాల్లో పీఏసీఎస్, కొండకిందిగూడెంలో ఎన్ డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు తీసుకువచ్చే ప్రతి గింజను వేగంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుని, దళారుల బారిన పడకుండా రక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతి రోజు వచ్చిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు, మిల్లర్లతో సమన్వయం చేసుకుంటూ కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాల్సిందిగా సూచించారు. ఎక్కడా రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగాలన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపాసటి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మహనీయుడు

# డాక్టర్ బాబు జగ్జివన్ రామ్

### కట్టంగూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త,



సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కట్టంగూరు మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ చింతపల్లి చలపతి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జ యంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ భారత దేశంలో అణగారిన వర్గాల ఆశాకిరణం బాబు జగ్జీవ న్ రామ్ అని, చిన్న వయసులోనే స్వాతం త్ర సమరంలో పాల్గొని భారత దేశ స్వాతంత్రానికి కృషి చేశారని, దేశ నిర్మా ణంలో ప్రముఖ పాత్రపోషిం చారని, కార్మిక, రక్షణ, వ్యవసా య శాఖ మంత్రిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశానికి గొప్ప సందేశమని, ఆయన ఆ శయాలు ఆదర్శంగా తీడుకొని సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్క రు కృషి చేయాలని, వారి ఆశయా లకు ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ నక్క శివ శంకర్, కంప్యూటర్ ఆపరేటర్లు గోవింద్, లక్ష్మణ్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధికి పాటుపడిన

# మహనేత బాబు జగ్జీవన్ రామ్

### నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 04



పేద ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కొనియాడిన మహనేత బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య కొనియాడారు. ఆదివారం నార్కట్‌పల్లి బస్సు డిపో సమీపంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్షాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన చిరుమర్తి యాదయ్య, బాబు జగ్జీవన్ రామ్ పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనేత అని కొనియాడారు. పని గంటలను తగ్గించి కార్మికుల సంక్షేమానికి పాటుపడ్డ దూరదృష్టి గల నాయకుడిగా ఆయనను స్మరించుకున్నారు. మహనీయుని ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బయ్యన్న, మంద మారయ్య, చెరుకుపల్లి చంద్రయ్య, బోడ యల్లయ్య, లింగాల యాదయ్య, బోడ శంకర్, జిల్లా యాదయ్య, వడ్డేపల్లి నాగరాజు, అదిమల్ల యాదగిరి, మాదాసు నరేష్, వీసం లక్ష్మయ్య, అమనగంటి ఐలయ్య, చెన్నారపు సత్తయ్య, చింత లక్ష్మన్, చిరుమర్తి ఉపేందర్, బోలుగురి శివ, మంద గిరి, ముప్పిడి మారయ్య, చిరుమర్తి సంపత్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### చిట్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి చిట్యాల లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మహనీయుల విగ్రహాల వ్యవస్థాపకుడు, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుక్కల మోహన్, నాయకులు గుండెబోయిన సైదులు, దేశపాక రాజేష్, కోనేటి ఎల్లయ్య, గాలి లింగయ్య, గంగారం గణేష్, మేడిశెట్టి ఉమాశంకర్, రంగా వెంకన్న, ఎస్కే ఇబ్రహీం, చేపూరి మధు, దాసరి నరసింహ, కోనేటి కృష్ణ, జయారపు శివ, గుండాల సత్తయ్య తదితరులు ఉన్నారు.

# అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలి

### భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కత్తుల కాన్షీరామ్



**కట్టంగూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త,** తెల్ల రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డుల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుని అర్హులకే హక్కులు కల్పించాలని బియస్పి భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కత్తుల కాన్షీరామ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు నిజమైన పేదలకు అందాల్సిన సమయంలో, అధిక భూములు, కోట్ల ఆస్తులు కలిగినవారు, రాజకీయ అండదండలు ఉన్నవారు ఈ కార్డులను దుర్వినియోగం చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. పది ఎకరాలకంటే ఎక్కువ భూమి, వందల ఎకరాల ఆస్తులు, అనేక ఇళ్లు, బంగారం, వెండి ఆభరణాలు కలిగిన వ్యక్తులు కూడా తెల్ల రేషన్ కార్డులు వినియోగించడం దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగించే చర్య అని, ఇది నిజమైన పేదల హక్కులను దోచుకోవడమేన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన పేదలకు మాత్రమే తెల్ల రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ తరఫున భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కత్తుల కాన్షీరామ్ డిమాండ్ చేశారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్

# జయంతి వేడుకలు

### కట్టంగూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త,

మండల పరిధిలోని పందెనపల్లి గ్రామంలో ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పందనపల్లి సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన పడ్డ శ్రమను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. నేటి సమాజంలో ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గద్దపాటి వీరేందర్, పాలక వర్గం గ్రామ సెక్రెటరీ శేఖర్, కుంభం విజయ్ కుమార్ రెడ్డి, ఆవుల మధు, ముప్పిడి పర్వతాలు, గద్దపాటి రామచంద్రు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు అందుకున్న ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్

## బెస్ట్ ఫోటో న్యూస్ క్యాప్చర్ కు అవార్డు ప్రధానం





**నల్గొండ టౌన్ ఏప్రిల్ 05, ప్రభాత వార్త:** తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ 2025 ఉత్తమ ఫోటో జర్నలిస్టుల అవార్డుల ప్రదానం కార్యక్రమం ఆదివారం హైదరాబాద్, నాంపల్లి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నల్గొండ పట్టణానికి చెందిన ది హన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ బెస్ట్ న్యూస్ ఫోటో క్యాప్చర్ విభాగంలో ఉత్తమ ఫోటో జర్నలిస్టుగా అవార్డు అందుకున్నారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా నల్గొండ ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, పలువురు మీడియా ప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

## పేరుకే ప్రజాపాలన.. ఆచరణలో శూన్యం

## దుండగులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

## బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి డిమాండ్



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** గజ్వేల్‌లోని బీఆర్ఎస్ పార్టీ అధినేత కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు కేసీఆర్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఫర్నిచర్ ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమని, అయితే హింసాత్మక దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేసినట్లేనని పేర్కొన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కార్యాలయాలపై దాడులు చేస్తున్నారు. ఇది కార్యాలయంపై దాడి కాదు, ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి కావడంతో దానిపై దాడి చేయడం ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చేయడమేనన్నారు. ప్రభుత్వం పేరుకే ప్రజాపాలన అని చెప్పుకుంటున్న ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దురదుష్టకరమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నట్టుగా కనిపిస్తోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజల భద్రతపై సందేహాలు తలెత్తుతున్నాయని అన్నారు. దాడికి బాధ్యులైన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖను డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా క్యాంప్ కార్యాలయాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్



నల్లగొండ,ఏప్రిల్ 5, ప్రభాతవార్త: సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎదురుగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత దేశంలో అణగారిన వర్గాల ఆశా కిరణం బాబు జగ్జీవన్ రామ్ అని, చిన్న వయసులోనే స్వాతంత్ర సమరంలో పాల్గొని భారత దేశ స్వాతంత్రానికి కృషి చేశారని, దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని , కార్మిక , రక్షణ ,వ్యవసాయ శాఖ మంత్రిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశానికి గొప్ప సందేశమని, ఆయన ఆశయాలు ఆదర్శం గా తీడుకొని సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారి ఆశయాలకు ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు .22 ఏళ్లకే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్మిక చట్టాలను తీసుకురావడమే కాకుండా, ఇండో పాక్ యుద్ధంలో చతుతను చాటారని తెలిపారు. చదువు కుటుంబానికి, సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులు ఆలోచించాలన్నారు. ఉన్నత చదువులు చదవాలని, సమాజాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాదో ఆలోచించాలని, ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, హాస్టళ్లలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న దని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని ఉపయోగించుకోవాలని, సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చెప్పారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,రెవెన్యూ ఆధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు వున్న కైలాస్ నేత, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్వాక నరేందర్, పెరికా షణ్ముఖ కుమార్, పాలడుగు నాగరాజు, కవితా రాణి, గోలి ఏడుకొండలు, పెరిక స్వాతి, శ్రీనివాసరావు, కత్తుల షణ్ముఖ కుమార్, జగన్ కుమార్ ,బుర్ర సుధాకర్ ,కత్తుల సంజీవయ్య, అవుట రవీందర్, చక్కిలం రామరాజు, పెరిక శెట్టి,దుప్పల లక్ష్మీ నారాయణ, ఆదిరెడ్డి, ధనలక్ష్మి ,సైదులు, కాటం శివ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎన్ జి కళాశాల వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# కాలుష్య కోరల్లో చిక్కుకొని పల్లెలు విలపిస్తున్నాయి

## జీవో నం.27 ను ఉల్లంఘిస్తూ బహిరంగ దహనం డంపింగ్ యార్డ్ స్థాపన(సిఎఫ్ఈ) నిర్వహణ (సిఎఫ్ఓ) అనుమతి లేదని కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నివేది గాలి కాలుష్యం సాధారణ పరిమితి 100 దాటి 154 వరకు చేరుకుంది మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించిన సామాజిక కార్యకర్త: నకిరేకంటి మధు కుమార్




TELANGANA HUMAN RIGHTS COMMISSION
By Post
OFFICIAL MEMORANDUM
Date : 22/01/2026
Dated 20/01/2026
Assistant Registrar(Judicial)

**నల్గొండ రూరల్ ఏప్రిల్ 05, ప్రభాతవార్త:** పల్లెలు అంటేనే స్వచ్ఛమైన పర్యావరణానికి ప్రసిద్ధి కానీ నల్గొండ పట్టణ శివారులో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ తో చందనపల్లి, ఖాజీ రామారం, అల్లిగూడెం, ఎస్టీ కాలనీ, తానేదార్ పల్లి గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకుని కొట్టు మిట్టాడు తున్నాయని, దీనికి ప్రధాన కారణం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనపల్లి డంపింగ్ యార్డ్ కారణమని సామాజిక కార్యకర్త నకిరేకంటి మధు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. వెంకి పెళ్లి సుబ్బి సావుకి వచ్చిందన్నట్లు అధికారుల నిర్లక్ష్యం వల్ల నల్లగొండ ప్రజల చెత్త చందనపల్లి పరిసర ప్రాంత ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారిందన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా చెత్త వేయడం వల్ల డంపింగ్ యార్డ్ పూర్తిగా నిండి పోయిందని, అందులో స్థలం లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని జీఓ నెంబర్ 27, తేదీ: 10072017 ను ఉల్లంఘిస్తూ బహిరంగ చెత్త దహనానికి పాల్పడుతున్నారు. ఈ చెత్త నుండి వెలువడే వ్యర్థాల దుర్వాసన, పొగను తట్టుకోలేక చందనపల్లి డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంత ప్రజలు మున్సిపల్ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఎన్నో మార్లు దరఖాస్తులు చేసుకున్న ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. సోషల్ మీడియా, డిజిటల్, మీడియా, వివిధ దినపత్రికల ద్వారా తరచుగా కథనాలు ప్రచురించినా కూడా ఈ ప్రాంత ప్రజల ఆర్తనాదాలు అధికారుల చెవి అంచు కూడా చేరలేదని అన్నారు. పైగా అప్పటి మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ డంపింగ్ యార్డ్‌లో చెత్త దహనం జరగడం లేదని, బాటసారులు సిగరెట్లు, బీడీలు వేయడం వల్ల లేదా పండుగల సమయంలో టపాకాయల వల్ల మంటలు వచ్చి ఉండవచ్చని అబద్ధాలు చెప్పి ప్రజలను అవమానించారు. డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దట్టమైన పొగ వల్ల శ్వాసకోస ఇబ్బందులతో పాటు అందులో నుండి వెలుపడే కార్బన్ మోనాక్సైడ్ (దివీ )శరీరంలోని రక్తంతో కలిసిపోయి కార్బాక్సి హిమోగ్లోబిన్ గా మారి నిశ్శబ్ద మరణాలకు దారి తీస్తుందని అన్నారు. ఇలాంటి దిక్కుతోచని పరిస్థితుల్లో అల్లిగూడెం గ్రామానికి చెందిన నకిరేకంటి మధు కుమార్ అనే నేను 28042025 నాడు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించడం జరిగిందని, మా బాధను గమనించిన తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (కేసు నం.7262/2025), తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి విచారణకు సిఫారసు చేసింది. ఈ విచారణలో అసలు నిజాలు బయట పడ్డాయని, అసలు డంపింగ్ యార్డ్ స్థాపనకు, నిర్వహణకు అవసరమైన అనుమతులు లేవని తేల్చి చెప్పింది. రోజూ బహిరంగ దహనం జరుగుతోందని, బయోడి గ్రేడబుల్ పరికరాలు ఉన్నా ఉపయోగించడం లేదని నిర్ధారించింది. అలాగే అక్కడి గాలి, నీటి నమూనాలను సేకరించి పరీక్షించగా, గాలి కాలుష్యం (ఖిఖీశిలీ) సాధారణ పరిమితి 100 ను దాటి 154 వరకు చేరిందని, భూగర్భ జలాలు కూడా పూర్తిగా కలుషితమయ్యాయని నిరూపణ చేసింది. అంతే కాకుండా ఈ విధంగా జరిగిన ఉల్లంఘనలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు నల్లగొండ మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ఇప్పటికీ బహిరంగ దహనం రావణ కాష్టం లాగా రగులుతూనే ఉందన్నారు. అదేవిధంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నియమాల ప్రకారం.. చెత్తను రవాణా చేసే వాహనాల తొట్టి కప్పి తీసుకెళ్లాలని, కానీ ఇక్కడ ఓపెన్‌గా చెత్తను తరలించడం వల్ల పానగల్ రిజర్వాయర్ కింద దారి పొడిగున డంపింగ్ యార్డ్ ను తలపిస్తుందని అన్నారు. డంపింగ్ యార్డ్ నేషనల్ హైవే 565 కి ఆనుకొని ఉండడం వల్ల దాని నుండి వెలువడే దట్టమైన పొగకు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు నిత్య కృత్యంగా మారిపోయాయి. ఇంత జరుగుతున్న నల్గొండ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి యొక్క మౌనం ఆశ్చర్యానికి గురి చేస్తుందని ప్రజలు వాపోతున్నారు. కనుక చందన పల్లి డంపింగ్ యార్డు పరిసరప్రాంత ప్రజల సహనంను చేతకానితనంగా భావించ వద్దని, దయచేసి ఇప్పటికైనా ఎలాంటి అనుమతులు లేని ఈ డంపింగ్ యార్డ్‌ను వేరే ప్రదేశానికి తరలించాలి అని, పరిసర గ్రామాల ప్రజలకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నామని కోరారు.

# మహనీయుల ఆశయాలే సమాజ పురోగతికి పునాది

**ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు దేశ సామాజిక, రాజకీయ వ్యవస్థలో కీలక మలుపు తిప్పాయని అన్నారు. అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంలో ఆయన పాత్ర విశిష్టమని కొనియాడారు. ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పేర్కొంటూ, జ్యోతిరావు ఫూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు. ముఖ్యంగా యువతలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించాల్సి న అవసరం ఉందని పేర్కొన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లాడుతూ, 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించి దేశ ఆహార భద్రతకు ఆయన చేసిన కృషి అపూర్వమని తెలిపారు. రాజ్యాంగ సవరణల ద్వారా అణగారిన వర్గాలకు న్యాయం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సాహితీ, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీ వాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించగా, ఆయన సేవలను స్మరించుకుంటూ నాయకులు, అధికారులు ప్రసంగాలు చేశారు.




## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**భువనగిరి రూరల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో, బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దళిత వర్గాల ఆశాజ్యోతి, ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. నేటి యువత మహానుభావుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుండి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పి మంజుల, గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, పోత్నాక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు, బిఆర్ఎస్ నుండి పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కొలుపుల అమరేందర్ కౌన్సిలర్లు, నాయకులు, బిజెపి నుండి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, సుర్వే శ్రీనివాస్ గౌడ్, కోళ్ల బిక్షపతి, దుర్గా పత్తి లక్ష్మీ మ్మనారాయణ, జిల్లా కార్యదర్శి మేడికోటేష్, కౌన్సిలర్లు,

# అసమానతలు లేని సమాజమే జగ్జీవన్

**బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

భారత మాజీ ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి తాహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ. అక్బరు, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, మంచాల నరహరి, ఆకుల రవిందర్, పిట్టల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, సోమ శివ కుమార్, పొట్ట నవీన్, గోసుకొండ సంజీవ, గుదె శ్రీశైలం, అకుల రఘు, బాణోత్ కవి, పానుకుంట్ల సంజీవ, గోసుకొండ మహేష్, పొట్ట శరత్, పొట్ట మహేష్, పొట్ట బాస్కర్, టిల్లు, పొట్ట నాని తదితరులు పాల్గొన్నారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెంగల్ వెంకట్ కిషన్ రావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, మండల నాయకులు పిట్టల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పుల పృథ్వీరాజ్, వార్డ్ సభ్యులు ఆకుల సాయికుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ బీబీనగర్ పట్టణ శాఖ అధ్యక్షుడు గోసుకొండ మహేష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమారం శంకర్, పొట్ట నవీన్ కుమార్, గోసుకొండ సంజీవరావు, మంచాల నరహరి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మగ్దుంపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ సిగ నరేష్ గౌడ్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో నువ్వు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అనుమానాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడెం పాండురంగం, ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డ్ సభ్యులు కాడికల్ల బాబురావు, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ భుషపాక మల్లేష్ నాయకులు మొలగరం పాండు, చిన్న గళ్ళ అశోక్, లింగస్వామి, దేశం శ్రీకాంత్ గౌడ్, మంద ఉప్పలయ్య, పంజాల శ్రీనివాస్, హరికృష్ణ రెడ్డి, మంద భాస్కర్, బొడ్డు భాస్కర్, కిరణ్, శివ బాబు, మోటి మహేష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సర్పంచ్ చింతల నాగలక్షి మ్మ లక్ష్మీ మ్మనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న రావులపల్లి గ్రామంలో సర్పంచ్ కొమిరే శ్రీకాంత్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గూడూరు గ్రామపంచాయతీలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సర్పంచ్ బింగి అలివేలుమంగా శ్రీనివాస్, ఉపసర్పంచ్ జాన సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాయరావుపేట గ్రామంలో సర్పంచ్ బొర్ర రమేష్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో రామన్నపేట విద్యార్థుల ప్రతిభ




**రామన్నపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

భువనగిరిలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్స్ కరాటే పోటీల్లో రామన్నపేట విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కే .లాస్య, బి .శిరీషలు ప్రథమ స్థానాన్ని సాధించగా, టి .ఇందు, ఎన్ .ప్రత్యూష కే దేవికలు ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఎన్నారం గ్రామానికి చెందిన ఎస్ వరూధిని ప్రథమ స్థానం ఎస్ చందు ద్వితీయ స్థానం సాధించగా పల్లివాడ గ్రామానికి చెందిన జటంగి స్వాతి మాదాసు నికితలు ప్రథమ స్థానాన్ని సాధించగా యాదాసు అక్షి త, రేష్మ,లు ద్వితీయ స్థానాన్ని సాధించగా మునిపంపుల ,దుబ్బాక గ్రామాలకు చెందిన విద్యార్థులు తృతీయ బహుమతులను సాధించి తమ ప్రతిభను చాటారు. అనంతరం స్టాండర్డ్ స్టూటూరియో కరాటే చీఫ్ పబ్బతి బాలరాజు వీరికి మెడల్స్ ను సర్టిఫికెట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ అప్పం చెన్నకేశ్వర్, కోచ్ తెల్ల ప్రసాదాలు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రావు కు ఘన నివాళులు

**మోత్కూర్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని చెరువు కట్ట వద్ద డా"బాబు జగ్జీవన్ రావు గారి జన్మదినం పురస్కరించుకొని తీళిళీ పార్టీ మండల, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు జంగ శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, మున్సిపల్ ప్రధాన కార్యదరి గజ్జి మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్ కొండ శోభ సోమ్మళ్లు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ దాసరి తిరుమలేష్, నాయకులు బయ్యని పిచ్చయ్య, పురుగుల మల్లయ్య, నల్ల ప్రభాకర్, బత్తిని తిరుమలేష్, కోక భిక్షం, చొల్లేటి నరేష్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, అన్నందాసు విద్యా సాగర్, గుంటి దేవ, చేతరాశి వెంకన్న, జంగ సతీష్, కల్వాల శోభన్, చెడిపల్లి రఘుపతి, జిట్ట సాయికుమార్, దాసరి నవీన్ కుమార్, పొన్నెబోయిన మచ్చగిరి, బందేల శ్రీను, అన్నందాసు మచ్చగిరి, కూరెళ్ళ రమేష్, చుక్క అశోక్, దాసరి నరేష్, గజ్జెల్లి మల్లికార్జున్, దాసరి ఎలెందర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

**మోత్కూర్ ఏప్రిల్ 5 ప్రభాత వార్త**



మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో వ్యవసాయ బావి వద్ద మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలిఆదివారం తెల్లవారుజామున దొండ కొమురయ్య(65) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ షాక్ తలిగి మృతి చెందినట్లు మోత్కూర్ ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. మృతునికి భార్య కళమ్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె, ఉన్నారు. రైతుకు రెండు ఎకరాల పొలం ఉండగా గత కొద్ది రోజుల క్రితమే మోటార్ కాలిపోయినాయి దాన్ని రిపేర్ చేయించి మోటార్ ఆన్ చేస్తుండగా ఈ సంఘటన జరగడంతో కుటుంబంలో విషాదఛాయలు క మ్ముకున్నాయి. పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట పంపినట్టు ఎస్సై తెలిపారు. .

# మిర్యాలగూడ మున్సిపాలిటీలో అడ్డగోలుగా రియల్ దందా

**25వ వార్డులో... 1200 గజాల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు చేశారని ఆరోపణలు మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కిన వైనం**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో అడ్డగోలుగా రియల్ దందా నడుస్తోంది. నిబంధనల ప్రకారం మున్సిపాలిటీకి కేటాయించాల్సిన భూమిని ఇవ్వకుండానే వెంచర్లు వేస్తున్న యాజమాన్యాలు, అక్కడక్కడ ప్లాట్లు చేస్తున్న వ్యాపారులు కనీస సదుపాయాలు కల్పించకుండా, మున్సిపాలిటీ జాగా వదలకుండా అన్ని ప్లాట్లను అమ్మేస్తున్నారు. ప్లాట్లు కొనుగోలుదారులకు సంబంధించిన డ్రైనేజ్, కరెంట్, సీసీ రోడ్లను వేయకుండానే అడ్డగోలు ధరలతో కస్టమర్లకు విక్రయిస్తున్నారు. వివాదాల్లో ఉన్న భూములను సైతం... అరకొరగా క్లియర్ చేస్తూ ప్లాట్లను అమ్మేస్తున్న పరిస్థితి మిర్యాలగూడ మున్సిపాలిటీలో నెలకొంది. అభివృద్ధి నిర్మాణాలకు జాగ కరువు ఇప్పటికే మిర్యాలగూడ మున్సిపాలిటీ జనాభాపరంగా లక్షన్నర పై చిలుకు ఉన్నది. రానున్న రోజుల్లో మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్కూళ్లకు జాగ అవసరం పడుతుంది. అయితే మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 1200 నుంచి 2 వేల పైచిలుకు గజాలను ప్రజలకు విక్రయిస్తున్నారే గాని మిర్యాలగూడ మున్సిపాలిటీ జానడు జాగను వదలట్లేరు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో 25వ వార్డులో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సుమారు 1200 గజాలు జాగలో ప్లాట్లు చేసి ఇండ్లు కట్టి కట్టి విక్రయిస్తున్నారు. లీగల్ సమస్యలను అరకొరగా క్లియర్ చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకుండా, ఇతర మౌలిక సదుపాయాలు



కల్పించకుండానే ప్లాట్లను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిర్యాలగూడ మున్సిపాలిటీకి నిబంధనల ప్రకారం కొంత భూమిని మార్టేజ్ చేయాల్సి ఉన్నప్పటికీ అవేమి పట్టించుకోకుండానే ప్లాట్ల ను అమ్మేస్తున్న పరిస్థితి ఉంది. 25 వ వార్డు లో ప్లాట్ లను చేసిన ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించినప్పటికీ తదుపరి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా మిర్యాలగూడ మున్సిపాలిటీ అధికారులు అవసరాల మేరకు ఆయా వెంచర్ల యాజమాన్యాల నుంచి నిబంధనల ప్రకారం భూములను స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు. 25వ వార్డు సుమారు 1200 గజాల్లో చేసిన ప్లాట్లపై అక్కడి స్థానికులు ఫిర్యాదు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

# జగ్జీవన్ రామ్ స్ఫూర్తి ని కొనసాగించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

అణగారిన వర్గాల ఆశాదీపం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని కొనసాగించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. ఆదివారం జగ్జీవన్ రామ్ 119వ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంటరానితనం నిర్మూలనకు, దళితుల మరియు వెనుకబడిన తరగతుల సాధికారతకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పలు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ లోని బాబుజగ్జీవన్ రావ్ విగ్రహానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి, సామాజికవేత్త డాక్టర్ రాజు,కాశయ్య, మొండి కత్తి లింగయ్య,



పరుశురాములు, దైవ సురేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, డాక్టర్ రాజు, బీసీ జేఏసీ కో కన్వీనర్లు జయరాజు, మురళియాదవ్, పిల్లలమర్రి రవికుమార్, తిరుపతయ్య, జవాజి మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాశ్వత సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**మిర్యాలగూడ, ఏప్రిల్ 5. ప్రభాతవార్త:.**

పట్టణంలోని శివారు ఆవాస ప్రాంతమైన ఇందిరమ్మ కాలనీలోని అన్ని లే అవుట్ లో లో ఓల్టేజ్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కౌన్సిలర్ అడావత్ అశోక్ అన్నారు. ఆదివారం ఇందిరమ్మ కాలనీలోని 6వార్డు లే అవుట్ 4లో సమస్యతో రాత్రి వేళలో కరెంటు సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించిన ఆయన స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి సహకారం తో వెంటనే విద్యుత్ నియంత్రికను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా వార్డు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళిక బద్ధంగా అందరి



సహకారంతో పనిచేస్తానని పట్టణంలోనే ఇందిరమ్మ కాలనీ ఆరవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామన్నారుఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ, పల్లె భాస్కర్, నాగు నాయక్, పసుపులేటి రాము,శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 5. ప్రభాతవార్త:.**

మానవుడు తన దైనందిన జీవితప్ర క్రియలో ఎదుర్కొనే శారీరక మానసిక ఒత్తిడి లను అధిగమించేందుకు యోగ మంచి దివ్య ఔషధంగా పనిచేస్తుందని యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక యోగ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ తిజి.శ్రీనివాస్ తదితరులతో కలిసి యోగాసనాలు చేశారు. అనంతరం పట్టణాభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నిర్దేశించిన పలు అంశాలను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధం గా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయ సహకారం ప్రజా భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగ నిర్వాహకులు గుడిపాడు కోటయాదవ్, కంచర్ల వెంకన్న,పైడిమరి సురేష్,కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, కోల సైదులు,పోలిశెట్టి లక్ష్మయ్య, కొండూరు రాజప్ప, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

**మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాతవార్త**



దళితుల అభ్యున్నతి కోసం, అనగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు, సామాజిక సంఘ సంస్కర్త బాబు జగ్ జీవన్ రాం అని కుక్కడం గ్రామ సర్పంచ్ వూర ప్రసన్న రాబర్ట్ మాట్లాడారు. 1908 బీహార్ రాష్ట్రం లో జన్మించిన ఆయన, స్వతంత్ర ఉద్యమంలో, దేశంలో అనగారిన, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, నాయకుడు బాబు జగ్ జీవన్ రాం. ఏప్రిల్ 5 న అయన జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అయన చిత్ర పటానికి పూల మాల వేసి అయన సేవలను కొనియాడారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి బేగం, ఉప సర్పంచ్, గ్రామ నాయకులు, పెద్దలు తదితరులున్నారు.

# దళితుల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నాయకుడు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాతవార్త**



స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి దళితజాతి అభ్యున్నతి కోసం,హక్కుల కోసం, వారి ఆత్మ గౌరవం కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతికి,నిరంతరం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,బాబు జగ్ జీవన్ రాం అని, గజలా పురం ఉప సర్పంచ్ ఉగ్గిడి సత్య నారాయణ అన్నారు. భారత దేశానికి, మొదటి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్ జీవన్ రామ్, ఏప్రిల్ 05 న అయన జయంతి ని పురస్క రించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం లో,వారి చిత్ర పటానికి పూలమాల వేసి వారి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం లో గజాల పురం సర్పంచ్ రోజా,ఉప సర్పంచ్ ఉగ్గిడి సత్య నారాయణ. గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరు లున్నారు

# అణగారిన వర్గాల కోసం పోరాడిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



అట్టడుగు వర్గాల కోసం కృషి చేసిన జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో నేడు రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు డిమాండ్ చేశారు ఆదివారం పట్టణంలో ఈదులగూడ సెంటర్ లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 4 వార్డు కౌన్సిలర్ పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్ జనాపాల సునీతకిరణ్, దళిత సంఘాల నాయకులు దున్న అచ్చాలు, బొల్లంపల్లి పాపారావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర అందించాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**
రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర అందించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యు లు పల్లె వెంకట్ రెడ్డి కోరారు. ఆది వారం హుజూర్ నగర్ పట్టణం లోని రైతు సంఘం పట్టణ నాలుగో మహా సభ సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో స్వామి నాథన్ కమిటీ సూచించిన సిఫా ర్సు లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతి రేకంగా చేసిన చట్టాలను నిరసిస్తూ 14 నెలలు పాటు రైతులు రాజధాని ఢిల్లీ తదితర ప్రాంతాల్లో పోరాటాల తో పాటు 750 మంది రైతులు బలి దానం అయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు వ్యతిరేకమైన చట్టాలను వెంటనే



ఉపసంహరించు కోవాలని కోరారు. రాష్ట్రంలో రైతు భరోసా, రెండు లక్షల లోపు రుణా లు వెంటనే అందించడం తోపాటు బోనస్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశం లో సిపిఎం ప్రజా సం ఘాల నాయ కులు వట్టెపు సైదులు పోసన బోయిన హుస్సే న్,శీలం శ్రీ ను, రేపాకుల మురళి తురక వీర య్య, పిట్టల నాగేశ్వరరావు, వెంక న్న, జక్కుల వెంకటేశ్వర్లు, చింత కాయల పర్వతాలు, మల్లయ్య, దుగ్గి సాయిబాబా, వట్టికూటి నాగే శ్వరరావు, ఇందిరాల లక్ష్మి మునిసి శంబయ్య, వెంకటి, విజయ్ వెంక న్న, భద్రమ్మ గురవమ్మ తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 5, ప్రభాత వార్త :**



భారతదేశ స్వాతంత్ర సమర యోధుడు, సంఘసంస్కర్త మాజీ ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రావ్ ఆశయసాధనకు కృషి చేయాలని మాజీ జెడ్పి టిసి గల్లా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ చింతిర్యాల నాగ య్య లు పిలుపునిచ్చారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని 11వ వార్డులో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు దివంగత బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు పాల్గొని మాట్లా డుతూ భారతదేశ స్వాతంత్రం కోసం, అణగారిన వారి హక్కు ల కోసం పోరాడిన గొప్ప నేత బాబు జగ్జీవన్ రావు అన్నారు. అతి చిన్న వయసులోనే నాటి నెహ్రూ ప్రభుత్వంలో మంత్రి గా, దేశంలో ఎన్నో ఉన్నతమై న పదవులు అలంకరించిన వ్యక్తిగా పేరుగాంచిన గొప్ప నాయకుడు జగ్జీవన్ రావ్ అన్నారు. అలాంటి నిస్వార్థ నాయకుల ఆలోచనలు ఆచ రణలకు అనుగుణంగా ముం దుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు మీసాల శరత్ బాబు, మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు మేళ్లచెరువు మొక్కంటి, మం ద వెంకటేశ్వర్లు, మేళ్లచెరువు చిన్న లచ్చయ్య, పల్లె క్రాంతి, మేళ్లచెరువు సత్యం పాముల కొండలు, సోమపంగు వీరబా బు, ఇతర ఎమ్మార్పీఎస్ నా యకులు పాల్గొన్నారు




# ఈస్టర్ పండుగ ప్రార్థనలు

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**



ఈస్టర్ పండుగను పురస్కరిం చు కొని పట్టణంలోని శ్రీనగర్ కాలనీ లో గల షాలోమ్ చర్చ్ లో ఆదివారం సంఘ కాపరి రెవరెండ్ జి, జే కాంతారావు తో కలిసి క్రైస్తవ సోద రులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. అతిథిలుగా మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, 18, 19 వ వార్డుల కౌన్సి లర్ లు జక్కుల మల్లయ్య, వల్లపుదాసు కృష్ణ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. చర్చ్ లు ఉన్న సమీప ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధా న్యత ఇచ్చి, అభివృద్ధి చేస్తా నని ఈ సందర్భంగా క్రైస్తవులకు ఆయన హామీ ఇచ్చారు. క్రైస్తవ పాస్టర్లకు కుటుంబాలకు ఈస్టర్ శుభా కాంక్షలు తెలియజేసి ఏసు క్రీస్తు చూపిన ప్రేమ శాంతి సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం గా మార్చుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో షాలోమ్ సంఘ సెక్రటరీ డాక్టర్ పి. డానియల్, ట్రెజ రర్ ఎన్ స్వాతి రాజ్ కుమార్, సుమలత, విజయలక్ష్మి, ధారా విమలమ్మ,

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**నేరేడుచర్ల ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్తదివంగత భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి, జానల్ దిన్న గ్రామంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి వేరువేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలోబీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను యడవల్లి చంద్రయ్యబీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్ , తక్కెళ్ళ నాగార్జున,ఎడవల్లి అంజయ్య శ్రీరాములు సైదులు బెల్లంకొండ గణేష్ జానలదిన్న ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి వార్డుమెంబర్ చాద వెంకటరెడ్డి చిట్యాల నాగేందర్ గుండెబోయిన ఆంజనేయులు శ్రీనివాస్ కేశవరావు పాల్గొన్నారు



# తెలంగాణ ఆస్తిత్వంపై దాడిని సహించం

## గుగులోతు నీలా హేమ్లా నాయక్

**గరిడేపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** తెలంగాణ ఆస్తిత్వంపై దాడి చేయడం సిగ్గుచేటని హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సర్వారం పీఏసీఎస్ సింగల్ విండో డైరెక్టర్, గుగులోతు నీలా హేమ్లా నాయక్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్‌లో తెలంగాణ జాతీయ పిత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే కార్యాలయాలపై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం దుర్మార్గమని ఆయన మండ పడ్డారు. ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలులో నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కుట్రలను గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని హెచ్చ రించారు. సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్, మాజీ నీటి సంఘం డైరెక్టర్ గుగు లోతు వెంకట్రాం నాయక్, బాలు నాయక్, మాజీ వార్డ్ సభ్యులు శ్రీను నాయక్, గుగులోతు నరేందర్ నాయక్, విద్యా కమిటీ చైర్మన్ బచ్చలకూరి కోటయ్య, నాగు నాయక్, బానోతు రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

# వైభవంగా సంకటహర చతుర్థి అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు ఏప్రియల్ 5 ప్రభాతవార్త**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీలసమేత శ్రీవెంకటేశ్వర స్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా శ్రీ సంకటహర చతుర్థి అర్చనలు, అభిషేకములు, ఆరాధనలు, సూర్యనమస్కారములు, గోమాతకు ప్రత్యేకపూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశార్మ, శివధనుంజయ శర్మ, సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**నేరేడుచర్ల ఏప్రిల్ 5 ప్రభాతవార్త**
నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1972 నుండి 1975 సంవత్సరంలో 8,9,10 తరగతుల విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలోఅపూర్వంగాసమ్మేళనాన్ని జరుపుకున్నారు,10 తరగతి విద్యనభ్యసించిన అనంతరం 51 సంవత్స రాల తర్వాత కలుసుకున్న అప్పటి పూర్వ విద్యార్థులు విద్యనభ్యసించిన తీపి గుర్తులను, ఆటపాటలను, పాఠశాల లో స్నేహితులతో గడిపిన విషయాలను గుర్తు చేసుకున్నారు, అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కొణతం వెంకటరెడ్డి, వి వేలాద్రి, అయ్యగారు పూర్వ విద్యార్థులు వై. చంద్రశేఖర్ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు వి వెంకటేశ్వర్లు వి బాల సైదయ్య పైడిమర్రి నరసింహారావు కే వెంకట్ రెడ్డి ఎస్ వెంకటేశ్వర్లు ఎస్ వి సుబ్బారావు యడవల్లి నర్సి రెడ్డి టి వెంకటేశ్వర్లు సిహెచ్ జానయ్య ఆర్ రామారావు డి అప్పి రెడ్డి సిహెచ్ కృష్ణకుమారి ఎన్ సోమయ్య జానకి రామారావు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

**చింతలపాలెం (ప్రభాతవార్త )ఏప్రిల్ 5:** సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండేలా కృషిచేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని సర్పంచ్ పోల్నేడి నరసమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని గుడి మల్కాపురం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుంచే కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు కల్పించడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహారావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, నాయకులు రాంబాబు, రాం ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వెంకటరమణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోనూ పలు గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## యాదాద్రిలో కొనసాగిన భక్తుల రద్దీ



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని భక్తుల రద్దీ కొనసా గింది. ఈ సందర్భంగా కొండపైన ఆలయ పరిస రాల లో భక్తుల రద్దీ కులా హలంగా కనిపించింది ఎక్కడ చూసినా భక్తులే కనబడ్డారు రద్దీకి తోడు ఎండ వేడిమి కి భక్తులు చాలా ఇబ్బం దులు పడ్డారు కొండ కింద గల తులసి కాటేజీ విష్ణు పుష్కరిణి అన్నదానం కళ్యా ణకట్ట తదితర ప్రాంతాలలో భక్తులు అధిక సంఖ్యలో కనిపించారు. వసతి గదులు పూర్తిగా నిండిపోవ డంతో భక్తులు చెట్ల కింద సేన తీరారు. విష్ణు పుష్కరణలో భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి స్వామి అమ్మవార్ల ను దర్శించు కున్నారు. ధర్మ దర్శనం శీఘ్రదర్శనం అతి శీఘ్ర దర్శనంలో క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారు భక్తుల రద్దీను దృష్టిలో ఉంచుకొని భక్తులు ఉదయాన్నే క్యులైన్ల లో నిలుచున్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ మహబూబ్ నగర్, కరీంనగర్ వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు. స్వామి అమ్మవాలను దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న దానంలో భోజనం చేసి తిరుగు ముఖం పట్టారు.

## ఆలయం లో అమ్మవారికి ఘనంగా ఉంజల్ సేవ



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 03, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో శుక్రవారం సందర్భంగాస్వామి అమ్మవార్ల కు విశేష పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయమానంగా అలంకరించిస్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు. అనంతరం స్వామి అమ్మవార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్తరాలను నిర్వహించా రు అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేకమైన సేవలో అధిష్టింప చేసి పంచ సూక్త పారాయణం చేశారు. సాయంత్రం వేళ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాలతో భాజభజంత్రీలతో ఊరేగించారు. స్వామి అమ్మవార్ల సేవ కు మంగళహారతుల తో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ను ప్రధాన ఆలయం నందు అధిష్టింపజేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూర్ వెంకటచార్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవాచార్యులు, అధికారులు సురేందర్ రెడ్డి, చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ఆలేరు, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):**




మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముద్దపాక కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు లు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు దేశానికి మార్గదర్శకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తరపు నరేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూపేలు కేశవులు, సంగి మైసయ్య, ముదపాక శ్రీను, ముదపాక రత్నాకర్, గడ్డం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోనేరులోని చెట్లను తొలగించిన యువత

**.రాజాపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



మండలంలోని సోమారం గ్రామంలో కొంతకాలంగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలోని కోనేరు చెట్లు చెదారంతో పేరుకపోవడంతో గ్రామ యువకులు ఐక్యతగా కోనేరును ఆదివారం కోనేరు లోపల, వెలుపల చెట్లను ముండ్ల కంపలను తొలగించి శుభ్రపరిచారు. పురాతన చరిత్ర కాలం నాటి కోనేరును ఎవరు పట్టించుకోకపోకపోవడంతో ఎక్కడ కనుమరుగవుతదేమోనని యువకులు కోనేరును శుభ్రపరచి పునర్నిర్మాణ దిశగా ఏర్పాటు చేయాలన్నదే వారి సంకల్పమని యువకులు తెలిపారు. యువత చేసిన మంచి పనికి గ్రామంలోని పలువురు ప్రజా ప్రతినిధులు పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మాటూరి సంతోష్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం బాలరాజు, ఆలయ కమిటీ అధ్యక్షులు నారెడ్డి కమలాకర్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి, శివ కుమార్, అజయ్, చరణ్ తేజ్, హేమంత్ రెడ్డి, సాయి కుమార్, అభినయ్, ఉమేష్, అరవింద్, చందు, మణికంఠ, కౌశిక్, శరత్.. పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ కు భారత రత్న ప్రకటించాలి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 05 ప్రభాతవా**

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్కు భారతరత్న ప్రకటించాలని ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. యాదగిరి గుట్ట మండల కేంద్రం లో భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికీ పూలమాలవేసి నివాళు లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం డా++ బాబూ జగ్జీవన్ రామ్ ఎన్నో సేవలు చేశారని ఈ దేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికారని ఆయన అన్నారు. జగజ్జీవన్ రామ్ శాసనసభ్యుడిగా, మంత్రిగా, కేంద్రమంత్రిగా 50 ఏళ్ల పాటు ప్రజా ప్రతినిధిగా అనేక శాఖలలో పనిచేసి ప్రతీ శాఖకు వన్నె తెచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. అట్టడుగు వర్గాల్లో పుట్టి దేశ ప్రధాన మంత్రి స్థాయికి వెళ్ళవలసిన వ్యక్తి ఉపప్రధానిగానే మిగిలి పోవడానికి ప్రధాన కారణం ఆయన దళితుడు అవ్వటమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని చేసిన నేటికి బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమని ఆయనకు భారతరత్న ప్రకటించి నిజమైన నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ, మండల అధికార ప్రతినిధి వద్దిగాళ్ల రాజు మాదిగ , పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి, 2వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ బూడిద మధు నాయకులు గ్యాద పాక బాలనర్సయ్య. మేడి శివ కుమార్. కొన్నె సంజీవ. డప్పు వీర స్వామి. బీసీ నాయకులు దండ్ల వెంకటయ్య. అంకం రాజు. పల్లపు రాములు. గ్యాస్ ఆనంద్. మునిసిపల్ సిబ్బంది జంగా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి సహకరించాలి: గొంగిడి

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 05 ప్రభాతవా**



యాదగిరిగుట్ట మండలం, కాచారం గ్రామంలో బీరప్ప స్వామి కామరతి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయాలు సమాజానికి పట్టుకొమ్మలని ఆమె అన్నారు. దేవాలయ నిర్మాణం అందరూ కలిసికట్టుగా పూర్తి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గుడి నిర్మాణ సంకల్ప సమితి మరియు కురుమ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు..




## పాముకుంటలో జగ్జీవన్ రామ్ జయంతి

**రాజాపేట ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



రాజాపేట మండలం పాముకుంట గ్రామంలోని జై భీమ్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షులు పట్నం గణేష్ అధ్యక్షతన బాబూ జగ్జీవన్ జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు సర్పంచ్ రంగ నరేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఎండి షరీఫ్ లు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శేఖర్, ఏసు, యూత్ సభ్యులు కరుణాకర్ రాజు అనిల్ బాబు శ్రీకాంత్ మోజేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## డైవర్షన్ రోడ్డు పునరుద్ధరించాలి...

**. రాజాపేట ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



డైవర్షన్ రోడ్డు వెంటనే పునరుద్ధరించి, నాణ్యతతో పొట్టిమర్రి వాగు వద్ద బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండల ప్రజలు టిఆర్ఎస్ ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో కలిసి రాజపేట మండలం పొట్టిమర్రి వాగు దగ్గర బ్రిడ్జి పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో సందర్శించిన సందర్భంగా బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. రాజపేట నుంచి యాదగిరిగుట్ట వరకు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, రాజపేట మండలం మొత్తం వ్యవసాయ ఆధారిత కావడంతో అన్ని చెరువులను నింపాలని ఆయన డిమాండ్ చేశారు, బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యమైన మెటీరియల్ వాడాలన్నారు , ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, పట్టణ అధ్యక్షులు బెడద వీరేశం, బిఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరమ్ ప్రెసిడెంట్ పల్లె సంతోష్ గౌడ్, కుర్రారం సర్పంచ్ బొడ్డు భాస్కర్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, అంకతి సుదర్శన్, అంకతి వెంకటేశం, పాండవుల బిక్షపతి, అంకతి నరసయ్య, రఘునాథపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, ఎర్రగుంట కిషన్, కుందనపల్లి నర్సిహ్ములు , తుంగ అక్షయ్, మోత్కుపల్లి బాలకృష్ణ, బొద్దుల శ్రీకాంత్, పాల్గొన్నారు

## సిపిఐ ఇంటింటి ప్రచారం



**రాజాపేట ఏప్రిల్ 5 ప్రభాతవా**

ర్తాజపేట మండలంలోని వెంకటాపురం గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం, గ్రామ శాఖ కార్యదర్శి కుమ్మరి బాలరాజు, మంగ ఐలయ్య, రాములు తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామస్తులతో మాట్లాడి పార్టీ విధానాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని నాయకులు కోరారు.

## పిడుగు పడి సుడి గేదే మృతి

**తుర్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

పిడుగు పడి సుడి గేదే మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో జరిగినది. గ్రామానికి చెందిన రైతు జాగిల్లపురం హరికృష్ణ భూమయ్య తన వ్యవసాయ బావి వద్ద ఉన్న షెడ్డులో గేదెను కట్టివేశారు. ఆదివారం ఉదయం వర్షంతో పాటు పిడుగు పడటంతో సుడిగేదే అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సుమారు ఒక 1,50,000 .. రూపాయల విలువ గల గేదెను కోల్పోయినట్లు ,తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

# నూతనకల్ మండలంలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**వారంలోపు ప్రారంభం : తహసిల్దార్ శ్రీనివాస్ రావు**

.నూతనకల్.. ఏప్రిల్ 05 ప్రభాతవార్త



.. రైతులు దళారులను నమ్మి నష్టపోకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేసేందుకు నూతనకల్ మండలంలో మొత్తం 17 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) శ్రీనివాస్ రావు తెలిపారు. ఆయన ఆదివారం ప్రభాత వార్తతో మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణ, కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందే సౌకర్యాలపై వివరాలు వెల్లడ ించారు. వారంలోపు 17 కేంద్రాలు ప్రారంభంమండల పరిధిలో 15 ఐకేపీ కేంద్రాలు, 2 పీఏసీఎస్ కేంద్రాలు కలిపి మొత్తం 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటన్నింటినీ వారంలోపు పూర్తి స్థాయిలో ప్రారంభిస్తామని ఎమ్మార్వో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

**కొనుగోలు ప్రక్రియ – అవసరమైన పత్రాలు**

రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్, మొబైల్ ఫోన్‌తో పాటు ఓటీపీ కోసం సిద్ధంగా ఉండాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని తేమశాతం 17!! ఉండేలా ఆరబెట్టి తీసుకురావాలని, వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలు ధాన్యం నాణ్యతను పరిశీలించి రికార్డు చేసిన అనంతరం కాంటాలు వేస్తారని వివరించారు.

**మద్దతు ధర, చెల్లింపులు**

ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం దొడ్డు రకం వడ్లకు క్వింటాల్‌కు రూ. 2,389. సాధారణ రకం 2369 చెల్లిస్తామని, సన్న వడ్లకు 2389 ఇస్తామని తెలిపారు. కొనుగోలు పూర్తయి నిర్వాహకులు ట్యాబ్‌లో ఎంట్రీ చేసిన వారం రోజుల్లోపు రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ అవుతుందని స్పష్టం చేశారు.

**కేంద్రాల్లో సౌకర్యాలు,పారదర్శకత**

వేసవి దృష్ట్యా రైతులకు తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించేలా నిర్వాహకులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలులో పారదర్శకత కోసం రైతులు ధాన్యం పోసిన వెంటనే సీరియల్ ప్రకారం రిజిస్టర్‌లో పేరు నమోదు చేసుకుని, తేమశాతం తేలిన తర్వాత అదే క్రమంలో కొనుగోలు చేస్తామని చెప్పారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 05 (ప్రభాతవార్త)



:భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సామ అభిషేక్ రెడ్డి సహకారంతో జాజిరెడ్డిగూడెం మండలం కోదూరు గ్రామానికి చెందిన కాసం మల్లయ్య కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.60,000 చెక్కును అందజేశారు. జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నిద్ర సంపత్ నాయుడు చేతుల మీదుగా కాసం మల్లయ్య కుమారుడు మహేష్‌కు చెక్కును ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష ్యంగా పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో అందని సంక్షేమం ఇప్పుడు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తూ, సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీలక్ష్యం

తుంగతుర్తి . ఏప్రిల్ 5 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష ్యమని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కీర్తిశేషులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసిసి నాయకులు ర్నా రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కీర్తి శేషులు ర్నా రెడ్డి దామోదర్ రెడ్డి,ఆశయ సాధనలో భాగంగా నేడు సర్వోత్తమ్ రెడ్డి జిల్లాలో ప్రతి ఎన్నికల్లో ఇంటింటికి తిరుగుతూ... తనదైన శైలిలో పేద ప్రజలతో మమేకమై, సమస్యలను తెలుసుకుంటూ, ఎన్నికల్లో, ప్రత్యర్థుల నాయకులను మట్టికరిపిస్తూ, అత్యధిక స్థానాలు గెలుపొందుటలో సీనియర్ జూనియర్ నాయకులను ఏకం చేసి, గెలుపులో నాంది పలికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరికొప్పుల నరేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, ముత్యాల వెంకన్న, వెంకటయ్య ,సుధాకర్ గౌడ్ పెదబోయిన అజయ్ కుమార్, కొండా రాజు, మాచర్ల అనిల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ఘన సన్మానం



సూర్యాపేట, ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)

: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు సూర్యాపేటలో ఘన సన్మానం నిర్వహించారు. టేకుమట్ల ఖమ్మం రోడ్డులో జరిగిన కార్యక్రమంలో బీసీ విద్యార్థి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలోఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, త్వరలో సూర్యాపేటలో బీసీ మున్సిపల్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజా సేవలో ఎమ్మెల్యే చేస్తున్న కృషిని పలువురు నాయకులు ప్రశంసించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి నాగరాజ్, కోడి శిరీష శివ, మాజీ ఎంపీటీసీలు మేకల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాసుల అశోక్ యాదవ్, బయ్యా నరేష్, ఉప్పల నరేష్, ఆర్యవైశ్య నాయకులు రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యదేవునికి భక్తుల విశేష పూజలు



జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 05 (ప్రభాత వార్త):

అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం సందర్భంగా సూర్యదేవునికి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించగా, మధ్యాహ్నం 12 గంటలకు మహా సౌర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజిత, జనార్ధన్, గణపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు




## పేద ప్రజలకు లైన్స్ క్లబ్ సహకారం




నూతనకల్..ఏప్రిల్ 05 ప్రభాత వార్త..

.పేద ప్రజలకు లయన్స్ క్లబ్ నిరంతరం సహకారం అందిస్తుందని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బందు కృష్ణయ్య నాగం సుధీర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ నూతనకల్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్లబ్ బలోపేతానికి సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బయ్య రవీందర్ సాబాది వెంకటరెడ్డి డాక్టర్ షేక్ నాగుల్ మీర ఏలేటి నారాయణరెడ్డి మేడిపల్లి శ్రీనివాస్ డాక్టర్ కటకం అనిల్ కుమార్ షేక్ యాకుబ్ అలీ గోపి యాదగిరి తదితరులున్నారు

## హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిచిన పూల్‌సింగ్ నాయక్‌కు ఘన సన్మానం

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 05 (ప్రభాత వార్త):



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గెలిచిన, రామన్నగూడెం గ్రామానికి చెందిన న్యాయవాది రమావత్ పూల్‌సింగ్ నాయక్‌ను ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ, మరియు మైనారిటీ ఆర్గనైజేషన్స్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ అబిడ్స్‌లోని పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.కే. మహేశ్వర బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు హాజరై పూల్‌సింగ్ నాయక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా న్యాయవాదిగా సమాజానికి సేవ చేయడంలో ముందుండాలని, మరిన్ని ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సాధించిన విజయం ఆయన కృషి, పట్టుదలకు నిదర్శనమని పలువురు నాయకులు కొనియాడగా, కార్యక్రమంలో న్యాయవాదులు, సంఘ సభ్యులు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## గ్రామాల అభివృద్ధి కోసం ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల చేయాలి

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 05 (ప్రభాతవార్త)

:గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్ఎఫ్‌సీ నిధులను విడుదల చేయాలని బీఆర్ఎస్ సర్పంచులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడిన వారు, రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు నిధులు విడుదల కాకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సర్పంచుల సమ్మేళనంలో ఇచ్చిన హామీ మేరకు పెద్ద గ్రామపంచాయతీకి రూ.10 లక్షలు, చిన్న గ్రామపంచాయతీకి రూ.5 లక్షలు ఎస్డీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేస్తామని చెప్పిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.అదేవిధంగా బీఆర్ఎస్ సర్పంచుల గ్రామాలకు నిధుల మంజూరులో వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ, గతంలో టీఎస్ బీపాస్ ద్వారా సిబ్బందికి నేరుగా జీతాలు చెల్లించేవారని, ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి జీతాలు చెల్లించాలని ఆదేశాలు ఇవ్వడం సరికాదని విమర్శించారు.ూ గంగయ్య, మేడి వీరస్వామి, కర్నాటి వెంకన్న, బానోతు సైదులు, నున్న యాదగిరి, నాయకులు బొడ్డు సోమరాజు, కేలోతు హరిలాల్ నాయక్ పాల్గొన్నారు

# కంచనపల్లి రాములు పదవి విరమణ

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్5**

నిడమనూరు మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ కీర్తిశేషులు కంచనపల్లి సత్యం సోదరుడు కంచనపల్లి రాములు పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెం కోట మైసమ్మ దగ్గర శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో నిర్మల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో పదవి విరమణ జరిగింది. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా 38 సంవత్సరాల పాటు సేవలందించి పదవి విరమణ పొందిన కంచనపల్లి రాములు మాస్టారును పూల మాలలు, శాలువాలతో మేమెంటోల తో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ గురువులు సమాజంలో కీలకపాత్ర పోషిస్తారని, రాములు వంటి ఉపాధ్యాయులు విద్యార్థులకు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు సహచర



ఉపాధ్యాయులు రాములు గారి సేవలను గుర్తు చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, బార్ అసోసియేషన్ నిడమనూరు అధ్యక్షులు ముువ్వ అరుణ్ కుమార్, సల్లంగుల వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, డి ఈ ఆంజనేయులు, హెచ్ఎం గుండా కృష్ణమూర్తి పేరుమాల్ల వెంకటేశ్వర్లు , డోన్ మిక్ పంతులు, రిటైర్డ్ పీఈటి రాజు, మెరుగు మధు, బొల్లం బాలయ్య, ఉన్నం శ్రీనివాసరావు, కే రాములు, ఉన్నం వెంకన్న మోర , శంకర్, ఎలీషా రావు, వి. రాములు హాలియా నిర్మల స్కూల్ మేనేజ్మెంట్ పూర్వ విద్యార్థులు, స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు

# పడమటి సోమారం బీఆర్ఎస్ కమిటీ నియామకం

**బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పడమటి సోమారం బీఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నికలను గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా కందాడి రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా ఎర్రబోతు భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా బద్దం సురేష్, సంయుక్త కార్యదర్శిగా సంధి గారి అశోకు, కోశాధికారి గా గండు రవి యాదవ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్వ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్, ఉప సర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు ఆల్వ లింగారెడ్డి, దేశం శ్రీనివాస్ గౌడ్, దాసరి నాగలక్ష్మి ్మ కృష్ణ, ఎండి రేష్మ ఉస్మాన్,



ఆముదాల సదానందం, దేవాలయ మాజీ చైర్మన్ వాకిటి బస్వరెడ్డీ, ఆల్వ యాదిరెడ్డి, సంధి గారి కృష్ణ, గోరుకంటి ముత్యాలు, వంటల బిక్షపతి, వాకిటి జయేందర్ రెడ్డి, ఆకుల బస్వయ్య, గండు రాజు, ఆల్వ బలవంత రెడ్డి, ఆల్వ బాలకృష్ణారెడ్డి, తలబోయిన జంగయ్య యాదవ్, బొమ్మగోని విజయ్, బుర్రి మోహన్, యాకరి పరమేష్, సంధి గారి శివ, జమ్మి గారి సత్యనారాయణ, జమ్మి గారి జనార్ధన్, దాసరి సురేష్, ఎర్రబోతు రామ్మోహన, యూత్ అధ్యక్షులు కొమ్మగొని అరుణ్, సోషల్ మీడియా కన్వీనర్ గోరుగంటి వేణు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 5 ప్రభాత వార్త.**



సామాజిక న్యాయం కోసం పోరాడి కొట్లాడిన జగమెరిగిన జననేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి 119 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం నాడు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది, మెయిన్ రోడ్డుపై ఎమ్మెస్ ఆధ్వర్యంలో కూరెళ్ళ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాట్లాడుతూ అన్నగారిన వర్గాల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం మాజీ ప్రధాని జగ్జీవన్ రావు ఎన్నో సేవలు చేశారని పేర్కొన్నారు. ఈ దేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికి శాసనసభ్యులుగా కేంద్ర మంత్రిగా వేళ్లపాటు ప్రజాప్రతినిధిగా అనేక శాఖలకు మంత్రిగా చేసిన ఘనత ఆయనకు దక్కింది అన్నారు.ఁ . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల విజయ్ సీనియర్ నాయకులు గట్టు రాములు వేముల నర్సింహారావు కానుకుంట్ల మహేష్ కొంగరి విద్యాసాగర్ రమేష్ బీసీ సంఘం నాయకుడు గడ్డం వీరస్వామి కవిటి రాజు మజీద్ గడ్డం గణేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కూరెళ్ళ రమేష్, సిపిఐ మనల్ని కార్యదర్శి మార్పాక వెంకటేశం, సోముబోయిన నరసింహ ఉప్పల నరసయ్య జోగు సాయిలు మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు

# నవ సమాజ నిర్మాణమే బాపూజీ లక్ష్యం

**మోత్కూర్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

నవ సమాజం నిర్మించి పేదలకు న్యాయం చేయాలని లక్ష్యంతో పని చేసిన బాబు జగ్జీవన్ రావ్ సేవలు మరువలేని అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా మోత్కూరు చెరువు కట్ట వద్ద ఆయన ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివక్షత లేని సమాజం కోసం కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావని అన్నారు. దళిత ను ఆయన నేను ఎమ్మెల్యే కావడం దళిత మహిళా గడ్డం స్వప్నమోత్కూర్ మున్సిపల్ చైర్మన్ కావడం బాబు జగ్జీవన్ రావ్ కృషి ఫలితమే అని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న, కౌన్సిలర్లు కురుమిళ్ళ ప్రమీల, మొగుల అనురాధ, గణగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బి.సు శ్రీకాంత్ గౌడ్, నల్ల మధు, కారు పోతుల వెంకన్న, మెంట రమణ, మండల కార్యదర్శి బాలరాజు, పట్టణ అధ్యక్షుడు గుండెగోని రామచంద్ర గౌడ్, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ లక్ష్మీ ్మనరసింహారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి సమీర్, మున్సిపల్ కమిషనర్ కే. సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# నేడు భువనగిరికి రానున్న డిజిపి శివధర్ రెడ్డి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



నేడు డిజిపి శివధర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు రానున్నారు. పట్టణ కేంద్రం లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ తో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన డిపిఓ కార్యాలయం ప్రారంభిస్తారు. అనంతరం మీడియాతో మాట్లాడ నున్నట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.

# విద్యార్థులు జిల్లా స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**




పట్టణ కేంద్రంలోని ప్రశాంతి విద్యాలయం ఆవరణలో స్టాండర్డ్ షీటు ర్యు కరాటే డో ఇండియా గ్రాండ్ మాస్టర్ పబ్బతి బాలరాజు మాస్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధితులుగా మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, టోర్నమెంట్ స్పాన్సర్ బ్లాక్ బెల్ట్, కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ లు హాజరై విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణకు ఎంతో అవసరమని క్రమశిక్షణతో సాధన చేసి జిల్లా స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. అబ్బాయిలతో పాటు అమ్మాయిలు కరాటే లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ బాలరాజు, మాస్టర్లు వెంకట్, పవన్, యాదగిరి, ముత్యాలు, సుదర్శన్, మచ్చగిరి, వినోద్, జంగయ్య, చెన్నకేశవులు, నర్సింహా, రాజు, మచ్చేందర్ లు పాల్గొన్నారు




# గజ్వేల్ దాడి ప్రజాస్వామ్యంపై దాడి

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ధ్వజం**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి చెందిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి ప్రజాస్వామ్యం పై దాడి అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ అరాచక పాలనకు పరాకాష్ట అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వారికి తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారు అన్నారు. గజ్వేల్ ఘటన బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భాస్కర్ రావు డిమాండ్ చేశారు.

# ఆర్థిక సాయం అందజేత

**పెద్దవూర ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గేమ్యానాయక్ తండా వాస్తవ్యులు అయినటువంటి వడిత్యా పులిసింగ్ నాయక్ కి యాక్సిడెంట్ అయ్యి హైదరాబాద్ చింతలకుంటలోని హిమాలయ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారని బాసోనిబావి తండా రమావత్ రమేష్ నాయక్.. ద్వారా తెలుసుకొని వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయంబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అందజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ఆంగోతు స్వామి నాయక్, రమావత్ మాంగ్యా నాయక్, కొర్రా హనుము నాయక్, సపావత్ పూరియా నాయక్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ గా గణేష్

**బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ గా మండలంలోని గుర్రాలదండి గ్రామానికి చెందిన దరావత్ గణేష్ నియమిస్తూ వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిజమైన ఉద్యమకారులకు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు. తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# బీబీనగర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పృథ్వీరాజ్

**బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**



బీబీనగర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేవరుప్పుల పృథ్వీ రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పృథ్వీరాజ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెంగల్ వెంకట్ కిషన్ రావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, నాయకులు పిట్టల అశోక్, మాజీ ఎంపిటిసి టంటం భార్గవ్ తదితరులు ఉన్నారు

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

గరిడేపల్లి,ఏప్రిల్ 5, ప్రభాతవార్త :



ఏసుక్రీస్తు పునర్ధానం ద్వారా మానవాళికి విమోచన లభించిందని పాస్టర్ మోజెస్ పాల్ అన్నారు. మండలంలోని కీతవారి గూడెం, వెలి దండతో పాటు పలు గ్రామాలలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కీతవారిగూడెం గ్రామంలో కలవరి దార ప్రార్థన మందిరంలో ఏసుక్రీస్తు పునర్ధానం ఈస్టర్ వేడుకలను సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చర్చి లో ఈస్టర్ సందేశాన్ని పాస్టర్లు చదివి వినిపించారు. మానవాళి చేసిన పాపములు కొరకు ఏసుక్రీస్తు సిలువ మరణం ఫలితంగా పాపాలు క్షమించబడ్డాయని ఏసుక్రీస్తు తిరిగి మూడో రోజు లేచిన దినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సంగం పెద్ద కొండ మంగమ్మ, కీత పాపమ్మ, బోయిళ్ళ తిమోతి, అనంతు మంగమ్మ, విజయలక్ష్మి, సుజాత, చింతమల్ల అశోక్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు మేలు చేయటమే మైహోం ధ్యేయం

మేళ్ళచెరువు ఏప్రిల్ 5 ప్రభాతవార్త




మండలములోని వేపులమాధారం గ్రామములో ఆదివారం మైహోం ఇండస్ట్రీయస్, మహా సిమెంట్ వారు కార్పోరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత మేఘా వైద్యశిభిరమును సర్పంచ్ కుక్కల కనకయ్య, మైన్స్ జి.యం. శ్రీనివాసరావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భముగా జి.యం. మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మేలుచేయటమే మైహోమ్ ఇండస్ట్రీయస్ ధ్యేయమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారములు అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భముగా స్థానిక ప్రజలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులను అందచేసారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ సాయికిరణ్, శ్రీనివాస సుబ్రహమణ్యం, అప్పలనాయుడు, క్రిష్ణారెడ్డి, బాలరాజు, మోహనరెడ్డి, శంభయ్య, హైదరాబాద్ యశోద హాస్పిటల్ వైద్యబృంధం, పరిశ్రమ అధికారులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్ రామ్ఆశయాలను అమలు చేయాలి

**మేళ్ళచెరువు ఏప్రిల్ 5 ప్రభాతవార్త** స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయములో ఆదివారం భారత మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్రావు జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భముగా సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్రావు ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ధచూపాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఉపసర్పంచ్ పసుపులేటి నాగమణీనాగేశ్వరరావు, కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్, పాలకవర్గసభ్యులు, గ్రామపెద్దలు, దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.




## హిందూ సమ్మేళనానికి వేలాదిగా తరలిరండి

### ఈనెల 19 న నేరేడుచర్లలో హిందూ సమ్మేళనం

**నేరేడుచర్ల ఏప్రిల్ 5 ప్రభాతవార్త** నేరేడుచర్లలో ఈనెల 19న నిర్వహించే హిందూ సమ్మేళనానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పలువురు వక్తలు కోరారు, నేరేడుచర్లలో ఈనెల 19న నిర్వహించేనేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండలాల హిందూ సమ్మేళనం విజయవంతం కోసం ఆదివారం స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో సన్నాక సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమ్మేళనంలో పలువురు వక్తలు పలు సూచనలు చేశారు హిందూ సమ్మేళనంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని పట్టణంలో ని అన్ని ఆలయాల కమిటీలు, స్వామి మాల దారులు, వాసవి వనిత క్లబ్ వివిధ రకాల స్వచ్ఛంద సంస్థలు, హిందూ ధార్మిక సంస్థలు విధిగా ఈ హిందూ సమ్మేళనంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మికతను పెంపొందించి హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని కోరారు, పుర ప్రముఖులు ఏకాభిప్రాయంతో హిందూ సమ్మేళనం నిర్వాహక అధ్యక్షునిగా పదవీ విరమణ పొందిన రెవిన్యూ ఇన్స్పెక్టర్ పులిజాల వెంకట రమణారావుని ఎన్నుకున్నారు. ఈ సన్నాహక సమావేశంలో మున్సిపల్



చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, తాళ్లూరి సురేష్ రెడ్డి, శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కొణతం నాగిరెడ్డి, ఏమి రెడ్డిశంకర్ రెడ్డి, సపావత్ రాము గెల్లి శ్రీనివాస్ మా శెట్టి మోహన్, ఇంజమూరి రాములు కట్ట గణేష్ రెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, నాగండ్ల వెంకటేశ్వరరావు, మురారి శెట్టి రమేష్, మచ్చ శ్రీను ఊటుకూరి నటరాజ్ ఉప్పలపుల్లయ్య వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావు పైడిమర్రి వాసు శ్రీనివాస్ రెడ్డి బలగం రాము పమ్మి రాంబాబు అనిల్ గుప్తా పాల్వాయి గోపాలకృష్ణ, మెట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయాలు యువతకు మార్గదర్శకం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :





జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచులు బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్, ఆవుల సునీత యాదయ్య, పాలెం మహేష్ గౌడ్, నాగంపల్లి శ్యాంసుందర్ అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాం పల్లి, సుంకెనపల్లి, ఏపూర్, ఆరెగూడెం గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో సర్పంచులు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి ఎదిగిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో సుమారు నాలుగు దశాబ్దాల పాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించినట్లు గుర్తుచేశారు. ప్రతి మనిషికి సమాన హక్కులు ఉండాలి అనే ఆయన సిద్ధాంతం నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శమని, నేటితరం యువత మహనీయుని ఆశయాల కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, ఉపసర్పంచులు ఆకుల కృష్ణ, కొసనం శేఖర్ రెడ్డి, జుంజు రాజు, ఉప్పల సైదులు, మాజీ సర్పంచులు కక్కిరేణి బొందయ్య, మాజీ ఎంపీటీసీ కోయగూర నర్సింహ, వార్డు సభ్యులు రాచమల్ల మహేష్, సాపిడి అనిత, లడే అనిత, బడే రవి, రత్నం నాగరాజు, బుస్సు వరప్రసాద్, కుర్మతి భిక్షపతి, కుంభం కిష్టయ్య నాయకులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బండ కిష్టయ్య, చెరుకు స్వామి, భీమిడి చిన్నవెంకట్ రెడ్డి, రత్నం నర్సింహ, దుబ్బ కుమారస్వామి, బొడిగె సైదులు, బొడిగె బాల రాజు, అంతటి శ్రీనివాస్, బుస్సు భిక్షపతి, బొడిగె ప్రభాకర్, గోపగోని లింగస్వామి, కాసర్ల నర్సింహ, గరిషె లింగస్వామి, చెరుకు రామలింగం, బత్తుల వెంకటేష్, రెడపాక సురేష్, రాచకొండ అయిలయ్య, బుస్సు నర్సింహ, అశోక్, ప్రతాప్ రెడ్డి, రాములు, శేఖర్ గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :

భారతదేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచులు కాటం వెంకటేశం, గుణగంటి అలివేలు వెంకన్న, కట్ట ఆశయ్య, మేడి శ్రీలత శ్రీను, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్ర వినోదమోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, వెంబావి, బొంగోనిచెర్వు, వట్టిమర్తి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర్య సమర యోధులు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి వెన్నెముకలాంటిదని, అలాంటి రాజ్యాంగానికి రూపకల్పన చేసిన వారిలో బాబూ జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశంలో రాజకీయ స్వాతంత్ర్యం ఉంటే సరిపోదని, ప్రజలకు ఆర్థిక, సామాజిక, సమన్యాయ స్వాతంత్ర్యం కావాలని జగ్జీవన్ రామ్ పోరాడి సాధించారని పేర్కొన్నారు. ఆయన పోరాట ఫలితంగానే రాజ్యాంగంలో పలు ముఖ్యమైన అంశాలను చేర్చడంతో నేడు మనమందరం





స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ చరిత్రలో 40 సంవత్సరాలు వివిధ శాఖలలో కేంద్ర మంత్రిగాపనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. నవ సమాజ స్థాపన కోసం కృషిచేసిన కృషివలుడు, సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్తగా ఆయన సేవలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు ఓర్సు సైదులు, నక్క శివ, సామిడి సాయి కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కంచర్ల గౌతమ్, లింగస్వామి, వలిగొండ పరమేష్, మాజీ సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు మేడి హరికృష్ణ, ఉయ్యాల ధనమ్మ, పంగరెక్క ప్రసాద్, గుణగంటి భిక్షపతి, నక్క జానయ్య మాదగోని లింగయ్య, మాదగోని లింగయ్య, పొనుగోటి సత్యనారాయణ రావు, పాండురావు గుండు శ్రీరాములు, గుండు మోనిక, పంగరెక్క ముత్తయ్య, నీలకంఠం లింగస్వామి, చేకూరి గణేష్, జెల్ల ప్రశాంత్, ఏర్పుల యాదయ్య, చేకూరి మల్లేష్, పున్న విష్ణు, కందాటి మహేందర్ రెడ్డి, గుండమల్ల భిక్షపతి, నల్ల కళావతి, బండారు పుష్పమ్మ, తీగల శ్రీధర్ రెడ్డి, బండారు రాఘవరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుల పేరిట లక్షల కుంభకోణం

**యాదాద్రిజిల్లాలో షాక్!**
**జాబ్ హామీలతో జేబులు ఖాళీ.**
**.వైద్యశాఖలో భారీ దందా!**
**లక్షలు కాజేసిన కొలువు మాఫియా..**
**రెండవ ఏఎన్ఎం నేతృత్వంలో అక్రమ వసూళ్లు..జిల్లాలో కలకలం**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

:ప్రభుత్వ కొలువుల పేరుతో యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ మోసం వెలుగులోకి వస్తోంది. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి లక్షల రూపాయలు వసూలు చేసిన వ్యవహారం జిల్లాలో సంచలనం రేపుతోంది.విశ్వసనీయంగా తెలిసిన సమాచారం ప్రకారం, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని ఈ దందా సాగింది. ప్రభుత్వ కొలువు ఖాయం అంటూ నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి లక్ష నుంచి రెండు లక్షల వరకు వసూలు చేసినట్టు బాధితులు చెబుతున్నారని తెలుస్తోంది. మరికొందరి నుంచి అంతకంటే ఎక్కువ మొత్తాలు తీసుకున్నట్టు కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారానికి తెర వెనుక వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ఓ ఉద్యోగి కీలకంగా వ్యవహరించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అతని మార్గదర్శకత్వంలోనే మొత్తం అక్రమ వ్యవస్థ నడిచినట్టు భావిస్తున్నారు. ఇదే సమయంలో యాదాద్రి జిల్లాలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం ఒకరు అక్రమ వసూళ్లకు టీం లీడర్గా వ్యవహరించి, అభ్యర్థులను సంప్రదించడం, డబ్బులు సేకరించడం, నమ్మబలకడం వంటి పనులను నిర్వహించినట్టు సమాచారం.ఇక ఈ కేసులో ప్రధాన సూత్రధారిని నల్గొండ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆమె నుంచి కీలక సమాచారం లభిస్తున్నట్టు తెలుస్తోంది. కాల్ డేటా, బ్యాంక్ లావాదేవీలు, ఇతర సంబంధాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. ఈ వ్యవహారంలో మరికొందరు మధ్యవర్తులు, శాఖలోని సిబ్బంది ప్రమేయం ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పోలీసులు పూర్తి స్థాయిలో కూపీ లాగుతుండటంతో ఈ దందా వెనుక ఉన్న పెద్ద నెట్వర్క్ బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురు బాధితులను గుర్తించి వారి వాంగ్మూలాలు నమోదు చేస్తున్నట్టు సమాచారం. ఇంకా కొంతమంది బాధితులు భయంతో ముందుకు రావడంలేదని తెలిసింది.ఇదిలా ఉండగా విషయం బయటికి రాకుండా సంబంధిత వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఉన్నత స్థాయి ఒత్తిళ్లు తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి నిజాలను వెలికితీసే దిశగా ముందుకు సాగుతున్నారు.నేడో రేపో ఈ అక్రమాల బండారం పూర్తిగా బయటపడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని పోలీసు వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి.జిల్లాలో ప్రభుత్వ కొలువుల పేరుతో జరుగుతున్న ఈ భారీ మోసం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతోంది. బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే మరింత పెద్ద రాకెట్ వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు

# మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 05**



భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండలమంతటా ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయంలో, గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధికి అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకుని కొనియాడారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, గ్రామ పెద్దలు సట్టు సత్తయ్య, శ్రీనివాస్, ఇతర గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, ఆయా కార్యాలయాల సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయి

**.సూర్యాపేట ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)**

:డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండు వద్ద ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బస్టాండ్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి సభా వేదికపై ఏర్పాటుచేసిన ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని బాబు జగ్జీవన్ రామ్ విద్య అభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, వివక్షత నుండి పోరాట ప్రతిమ మొదలు పెట్టారని, మదన మోహన మాలవ్య బెనారస్ యూనివర్సిటీలో ఇంటర్మీడియట్, బెంగాల్లో డిగ్రీ చదివారని మొదట స్వాతంత్ర ఉద్యమం బెంగాల్ నుండి ప్రారంభమైనదని, బాబు జగ్జీవన్ రామ్ బెంగాల్ లో చదువుకోవడం వలన అక్కడి ఉద్యమాలలో దళితులను, అన్నగారిన అట్టడుగు వర్గాల వారిని ఏకం చేసి అనేక ఉద్యమాలలో పాల్గొని వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని, 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్లో అనేక కీలకమైన పదవులు కార్మిక, వ్యవసాయ, రైల్వే, రక్షణ శాఖలు అనుభవించి ఆ పదవులకు వన్నె తీసుకొచ్చారని కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేశారని, ఇండోపాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ అట్టి యుద్ధాన్ని పటిష్టంగా ఎదుర్కొన్నారని, సమాజంలో అట్టడుగు బలహీన వర్గాల వ్యత్యాసం ఉండకూడదని, సమ సమాజ స్థాపన జరగాలని, అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వారి యొక్క ఆశయాలను, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అయన అన్నారు.మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మొదటిసారి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని జగ్జీవన్ రామ్ చాలా



గొప్ప వ్యక్తి అని, సుదీర్ఘకాలం బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని, దళితుల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేశారని, సుదీర్ఘకాలం మంత్రి పదవిలో పనిచేసి కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చారని అన్నారు. అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహనీయులని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని 50 సంవత్సరాలు ప్రజాజీవితంలో ఉండి స్వప్రయోజనాల కోసం పదవులు అనుభవించలేదని, దేశానికి సేవ చేసిన గొప్ప మహనీయుడని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గం నుండి పదవులు మొదలుకొని తన జీవిత చర్మాంకం వరకు కూడ దేశానికి సేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వినారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, తాసిల్దార్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, నెమ్మది బిక్షం, చల్లమాల నరసింహారావు, డాక్టర్ రామ్మూర్తి, టిఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంట్ జానీ మియా, సెక్రటరీ దున్న శ్యామ్, గోపి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నార్కట్ పల్లి, ప్రభాతవార్త ఏప్రిల్ 05**



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు, సుదీర్ఘకాలం పార్లమెంట్లో సభ్యుడిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలు అందించి సుదీర్ఘంగా కేంద్ర మంత్రిగా బడుగు బలహీన వర్గాలకు కార్మిక లోకానికి అండగా నిలిచి సమానత్వం,సామాజిక న్యాయం కోసం అలుపు ఎరుగని పోరాటం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సాగర్, ఎం ఎస్ ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు మాచర్ల సుధీర్,మాదిగ స్వేరో స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు సురేష్, స్వేరో ఎస్ ఎఫ్ ఐ యూనివర్సిటీ అధ్యక్షులు రవి ,శరత్,ప్రకాష్ నితిన్,అనిత కవిత ,కళ్యాణి,శోభన అఖిల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

**మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి**

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:**

కులరహిత సమాజం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఆయన జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతుడని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, చిట్టిపోలు కరుణాసాగర్, నకిరే కంటిసైదులు, మజార్ మోహినిద్దీన్, పోదిల కృష్ణ, పాంపాటి శ్రీనివాస్, బాబుద్దీన్, తక్కలపల్లి సైదులు, గడ్డం రమణయ్య, గార్లపాటి గోవర్ధన్, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, హనుమంతరావు, సింగారపు నగేష్, గౌస్, మధుసూదన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# కట్టంగూర్ లో జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

**కట్టంగూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండల కేంద్రంలో ఆదివారం డా. బాబుజగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, కళ్లెం నాగేశ్వరరావు, యర్కల శశిధర్ గౌడ్, బొమ్మగాని మహేష్, కానుగు శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉట్కూరి సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకిరాములు, కానుగు వెంకన్న, ఎరుకల సత్తయ్య, ఎలగందుల భాలచంధర్, గోగు పార్వతమ్మ ఉన్నారు

# మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

**రాజాపేట, ఏప్రిల్ 5 : ప్రభాతవార్త**

మహానీయుల చరిత్రను భావితరాలకు అందించే విధంగా విగ్రహాలము ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో



నవభారత్ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో నవభారత్ కాలనీలో నెలకొల్పిన బాబు జగ్జీవన్ రావ్, జ్యోతి రావు పూలే విగ్రహాలను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.



వారు దేశానికి చేసిన సేవలు గుర్తుచేసుకొని ఆడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నెమిల కేదారి గౌడ్ , వార్డు సభ్యులు దేశ పాండు కవితా ప్రసాద్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, వివిధ పార్టీల మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మేకల



రమేష్, దాచేపల్లి రాజు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు జూకంటి ప్రవీణ్ కుమార్, ఎర్ర గోకుల జశ్వంత్, వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా వివేకానందుని విగ్రహం కూడలి నుండి భారీగా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడు కు శాలువా కప్పి సత్కరించి



ఆహ్వానించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. విగ్రహాల ఏర్పాటు చేసిన నవభారత్ కాలనీ,యూత్ సభ్యులను అభినందించారు.

# మల్లారంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తల్లాడ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల పరిధిలోని మల్లారం గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం యశోద, భుక్యా అంజయ్య, తోట మురళి, రేగళ్ళ శ్రీను, పంచాయితీ సిబ్బంది



తదితరులు పాల్గొన్నారు.

**ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో..**

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. ఉప ప్రధానిగా జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు శ్లాఘనీయం అని కొనియాడారు. మండల పరిషత్ కార్యాలయంలో జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

# ఎక్కిరాల రామకృష్ణ మృతి తీరని లోటు

## ఎమ్మెల్యే రాగమయి

**తల్లాడ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త**

తల్లాడ ఎన్ఎస్‌పి సబ్ డివిజన్‌లో లస్కర్‌గా పనిచేస్తున్న ఎక్కిరాల రామకృష్ణ మృతి తీరని లోటని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన దశదిన కర్మ కావడంతో ఆమె సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్‌పాషా, పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావులతో కలిసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ తల్లిని ఓదార్చారు. రెండు నెలల క్రితమే లస్కర్ ఉద్యోగానికి తానే సిఫారసు



చేయడం జరిగిందని మూడు నెలలు క్రితం పూర్తికాకముందే రామకృష్ణ కానరాని లోకాలకు వెళ్ళడం కలిచివేసిందని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం శ్రీను మాట్లాడుతూ రామకృష్ణ



గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా ఉండేవారని, ఆయన మరణం పినపాక గ్రామానికి తీరని లోటని వాపోయారు.

# అంకమ్మ జాతరకు వరదలా తరలివచ్చిన భక్తులు

## భారీగా అన్నదానం

**తల్లాడ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గత ఐదు రోజుల నుండి అంకమ్మ మహాలక్ష్మమ్మ మద్దిరావమ్మల జాతర ముగింపు సందర్భంగా ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు వరదలా తరలివచ్చారు. అదే గ్రామానికి చెందిన సుదా హనుమంతరావు అన్నదాన కార్యక్రమానికి విరాళం ప్రకటించగా మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల విరాళాలు కూడా సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడమే గాక విరాళం ఇవ్వడం కూడా చర్చనీయంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నర్సయ్య, మారెళ్ళ దేవేందర్,



తుమ్మలపల్లి అనంతరామయ్య, పొన్నం కృష్ణయ్య, వెన్ను శ్రీనివాసరావు, రోశయ్య, షేక్ యాకుబ్ పాషా, కోసూరి నర్సింహారావు పాల్గొనగా ఆలయంలో వాఖ్యాతగా పులి పార్ధసారధి వ్యవహరించారు.

# నమిలలో నాలుగెకరాల నీలగిరి తోట దగ్ధం.

## ....రూ. 3 లక్షలు నష్టం జరిగిందన్న బాధిత రైతులు.



**రాజాపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

రాజాపేట మండలం నమిల గ్రామ రెవెన్యూ పరిధిలోని 84 సర్వేనెంబర్ లో గల నాలుగెకరాల నీలగిరి తోట ఆదివారం దగ్ధమైందని బాధిత రైతులు ధర్మ రంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డిలు తెలిపారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వల్లే ఈ అనర్థం జరిగిందని వాపోయారు. కోతకు ఉన్న నాలుగెకరాల నీలగిరి తోట కండ్ల ముందే బుగ్గి పాలు అయిపోయిందని ఆవేదన చెందారు. సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలని రైతులు కోరారు

# ,,శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ బుచ్చిబాబు,,

**రఘు నాథ పాలెం ,ఏప్రిల్ 5 ;**



రఘునాథపాలెం శ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ నూతన చైర్మన్గా ప్రజాదరణ కలిగిన ప్రముఖ వ్యక్తి మంద బుచ్చిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం రఘునాద పాలెం గ్రామంలో గ్రామస్తులంతా సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు, ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముందు చూపుతో బాధ్యత యుతంగా వ్యవహరించి వ్యక్తిని చైర్మన్గా ఎన్నుకోవడం లో సమీష్ నిర్ణయంతో అందరి సమక్షంలో ఎన్నిక జరిగింది, దేవాలయాన్ని భక్తిశ్రద్ధలతో ముందుకు తీసుకెళ్లడం నియమ నిబంధనలకు కట్టుబడి నైతికత సేవలందించే నాయకత్వం అవసరమని గ్రామ పెద్దలు భక్తులు అభిప్రాయంతో నిర్ణయం చేశారు, కొత్త చైర్మన్గా ఎన్నుకోవడం గ్రామంలో ఉన్న చారిత్రాత్మక ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయ స్వామి దేవస్థానంలో రెండేళ్లు కమిటీ ఏర్పడి పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేకంగా జరిగిన సమావేశంలో అభివృద్ధి నిర్మాణపై సమగ్రంగా చర్చ జరిగింది, అనంతరం చైర్మన్గా మంద బుచ్చిబాబు, ఆలయ కమిటీ సభ్యులుగా అక్కి వెంకటేశ్వర్లు, చాలా సరోజిని, తీప్పట్ల నాగరాజు, బోడ నాగేశ్వరావు, బానోతు కృష్ణ, బండారు రామ్మూర్తి, కన్నీటి పూర్ణయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంద వెంకటయ్య, గుడిపూడి రామారావు, జాలాది కృష్ణ, మైలవరపు రామ్ భద్రయ్య, జంగాల నరసింహారావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ మంద బుచ్చిబాబు కు దేవస్థానాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు,

# భట్రాజు సంఘం యూత్ అధ్యక్షుడిగా రవి కిషోర్‌రాజు

**తల్లాడ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త**



జిల్లా భట్రాజు సంఘం సమావేశం ఆదివారం పిఆర్ గ్రాండ్ హోటల్లో జరిగింది. ఈ సందర్భంగా భట్రాజుల సంఘం యూత్ అధ్యక్షుడిగా రవి కిషోర్ రాజు, ఉపాధ్యక్షుడిగా సరికొండ శివ ప్రసాద్‌రాజు, దూపాటి నరేష్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా రామరాజుతో పాటు మరో 15 మందిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు.

# అన్నారుగూడెంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

**తల్లాడ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఈస్టర్ పండుగ సందర్భంగా మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావు కేక్ కట్ చేసి భక్తులకు తినిపించారు. ఈ సందర్భంగా ఈస్టర్ పండుగ విశిష్ఠతను పాస్టర్ వివరించగా, అనంతరం జరిగిన ప్రార్ధనా కార్యక్రమంలో నాయకులు పాల్గొనగా, దొడ్డా, గొడ్ల లను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ గొల్లమందల చలపతిరావు, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, బొల్లెపోగు కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం.



**గుర్రంపోడు,ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పిట్టలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 199091 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హైదరాబాద్ జీకేఆర్ ఫామ్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అలనాటి గురువులైన చింత రెడ్డి ముత్యంరెడ్డి,ఏలూరి అశోక్ కుమార్ రావు,ముషం యాదగిరి, అలుగుబెల్లి సత్యంరెడ్డి లను శాలువా,పుష్పగుచ్చం, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.35 సంవత్సరాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి కుటుంబ విషయాలు, క్షేమ సమాచారాలను తెలుసుకొని, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆటపాటలతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సువర్ణ,జ్యోతి, రెహానా బేగం,సుజాత, విజయ, లక్ష్మణరావు,నాగ మోహన్, యాదగిరి,వెంకటనారాయణ, వెలుగు శ్రీను,మండలి లింగయ్య సంజీవరెడ్డి,గోవర్ధన్ రెడ్డి,కట్ట లింగయ్య,జహంగీర్,శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్,రాఘవా చారి, నరసింహ,శంకర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

ప.

## అర్వపల్లి జంక్షన్ లో ఘనంగా సర్వోత్తం రెడ్డి జన్మదిన వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 05 (ప్రభాతవార్త):**



తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తం రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం అర్వపల్లి జంక్షన్‌లో డీసీసీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంచిపెట్టుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ వేడుకలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, అర్వపల్లి సర్పంచ్ చిలంచర్ల విద్యాసాగర్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, టౌన్ అధ్యక్షులు మేకల రాంబాబు, వార్డు సభ్యులు మామిడి మల్లేష్, నాయకులు శిగ నసీర్, లింగంపల్లి సైదులు, నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న దూదిమెట్ల సత్తయ్య యాదవ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 05**



నార్కట్‌పల్లిలోని లింగమంతుల గుడి వద్ద నిర్వహించిన దిష్టి పూజా కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి యాదవ సంఘ నాయకులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

## నిడమనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కి సన్మానం

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:**



అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన ముప్వ అరుణ్ కుమార్ నిడమనూరు బార్ అసోసియన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చింతగూడెం గ్రామంలో ఆయనకు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముప్వ రామారావు, చింతగూడెం సర్పంచ్ తగుళ్ల అంజయ్య యాదవ్, రామడుగు సర్పంచ్ మజ్జిగపు నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ నామ సైదులు, నల్లగొండ శీను, రేణుక తదితరులు అరుణ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి, వినాయక చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ముప్వ అరుణ్ కుమార్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పట్ల స్పందించే గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు. చింతగూడెం గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న ఆయనకు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి దక్కడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కురాకుల పార్వతమ్మ కృష్ణయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, రామలింగయ్య, ఆలయ చైర్మన్ కురాకుల సత్యనారాయణ, గ్రామ పెద్దలు కదిరి కొండల్, పేడపల్లి సాంబశివ లింగయ్య, మారుతి, కాట్నం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## చింతగూడెంలో ఘనంగా మెగా ఉచిత వైద్య శిబిరం

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:**

అనుముల మండలం చింతగూడెం గ్రామంలో సామాజిక సేవలో భాగంగా జ్యోతి హాస్పిటల్ సౌజన్యంత డాక్టర్ ముప్వ రామారావు ఆధ్వర్యంలో వారి స్వగ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రధానంగా గుండె, నరాలు మరియు గ్యాస్ట్రో ఎంటరాలజీ (జీర్ణకోశ) సంబంధిత వ్యాధులకు నిపుణులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, రోగులకు అవసరమైన వైద్య సలహాలను అందించారు. ఈ కార్యక్రమానికి నిడమనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు ముప్వ అరుణ్ కుమార్, కురాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ తగుళ్ల అంజయ్య యాదవ్, మజ్జిగపు నర్సిరెడ్డి హాజరయ్యారు. వీరు వైద్య శిబిరాన్ని పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, సొంత గ్రామంలో ఇటువంటి సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు డాక్టర్ ముప్వ రామారావు మరియు అరుణ్ కుమార్‌లను సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నామ సైదులు, వార్డు సభ్యులు పార్వతమ్మ, కృష్ణయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, రామలింగయ్య, సింగం ప్రవీణ్ కుమార్, పిల్లి పావని, ఆలయ చైర్మన్ కురాకుల సత్యనారాయణ, గ్రామ పెద్దలు నల్లగొండ శ్రీను, అప్పయ్య, పేడపల్లి సాంబశివ, కదిరి కొండల్, పిల్లి సైదులు, లింగయ్య, మారుతి, కాట్నం సత్యనారాయణ,గ్రామస్తులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:**

సమతావాది, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఆదివారం అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశ రక్షణ మంత్రిగా , రైల్వే శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా దేశ అభివృద్ధి కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం కృషిచేసిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారులు యడవెల్లి రాంబాబు, మందా లక్ష్మీ ౹ృ, యడవెల్లి సునీత, జయంత్ రామ్, మణితేజ్, సాత్విక్ బాబు, శాన్వీ, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నూతనకల్.. ఏప్రిల్ 05 ప్రభాత వార్త.**



.మండల పరిధిలోని చిన్ననెమిల ఎక్స్ రోడ్ లోని సాయి సిద్ధార్థ ఫంక్షన్ హాల్ లో శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ పాఠశాలలో పదవ తరగతి చదివిన (19971998 బ్యాచ్) విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను,అనుభవాలను ఒకరికి ఒకరు పంచుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమర వేసుకొని అమితానందాన్ని పొందినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాపా రవికుమార్, ప్రధానోపాధ్యాయులు రావుల హనుమంతు,భయ్యా లింగయ్య, జిబిలికపల్లి రాములు,జలగం ఏక స్వామి,దండ సురేందర్ రెడ్డి, దుర్గారావు,కాస వాసు,సూరారపు మల్లయ్య, సూరారపు వెంకన్న,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి

**తుంగతుర్తి. ఏప్రిల్ 5. ప్రభాత వార్త.**



మండల కేంద్రంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి, అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిన మహానీయుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, తడకమళ్ళ రవి కుమార్, నల్లబెల్లి వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, బొంకూరి మల్లికార్జున్, బొంకూరి మధు, మధు, గోపి, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి దళిత బహుజనుల వర్గాల వారి కోసం ఎన్నో సేవలు చేశారని గొట్టిపర్తి సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న అన్నారు. ఆదివారం అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు చేసి దళిత బహుజన వర్గాలకు మేలు చేశాడని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత ,కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కోతి రాములు ,పాశం అజయ్ కుమార్ ,చింతకుంట్ల విఠల్, ఉపాధ్యాయులు అంబేద్కర్ ,యాదగిరి, సైదులు ,యాదయ్య ,ఉపేందర్, సుధాకర్ ,అశోక్ రెడ్డి ,లింగయ్య ,మధు ,నాగరాజు ,రాజు వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్థిక సాయం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 5 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మెకానిక్ యాస రామ్ రెడ్డి గత కొన్ని నీళ్లు గా పక్షపాతంతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబానికి పలువురు దాతలుగా గుడి 1. 50,000 రూపాయలను కుటుంబానికి అందజేశారు ఆదివారంనాడు దశది కర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా జేఏసీ నాయకులు ఎన్నో పల్లి లింగారెడ్డి. యూత్ జేఏసీ అధ్యక్షుడు ఎల్లా సత్తిరెడ్డి .సంఘ నాయకులు జిల్లాల శేఖర్ రెడ్డి .బొబ్బల పద్మా రెడ్డి. యాస బుచ్చిరెడ్డి, యాస ఇంద్రారెడ్డి వ్యాస పద్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు